


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 6 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : శ్రీకాకుళం సోమవారం 19 జనవరి 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 6 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : SRIKAKULAM MON 19 JANUARY 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, Chittor, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

# ఏపీ రాజధాని అమరావతే

- ఆయన బెంగళూరులో ఉంటే అదే రాజధాని అవుతుందా?: సీఎం చంద్రబాబు
- ఎన్టీఆర్ 30వ వర్ధంతి సభలో నివాళులర్పించిన సీఎం చంద్రబాబు
- ఎన్టీఆర్ సంక్షేమ బాటలోనే కూటమి ప్రభుత్వం పయనిస్తోందని వెల్లడి
- గత ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు, 'క్రెడిట్ చోరీ' ఆరోపణల ఖండన
- 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం
- రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాలను ఉపేక్షించబోమని హెచ్చరిక



**పెన్ పవర్ డెస్క్:**ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అవుతుందా? మరి ఆయన (జగన్) ఎక్కువగా బెంగళూరులో ఉండేవారు, అటువంటప్పుడు దాన్నే రాజధానిగా ప్రకటించాల్సింది అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజధాని విషయంలో గత పాలకులు సృష్టించిన గందరగోళానికి ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

**ఏపీ రాజధాని అమరావతే**

రాజధానిపై ఐదేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి తెరపడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ఐదేళ్లుగా మన రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో బతికాం. మూడు రాజధానులంటూ గందరగోళం సృష్టించారు. కానీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మూడు రాజధానుల నినాదం ఎక్కడైతే బలంగా వినిపించారో, అక్కడి ప్రజలు కూడా ఎన్డీయే అభ్యర్థులనే గెలిపించారు. ఇకపై ఎలాంటి అనుమానాలకు తావులేదు. ఎవరైనా ఏపీ రాజధాని ఏది అని అడిగితే, మనమంతా

వివరాలు 2లో..



## భారత్‌లో ఏఐ సేవలకు అమెరికన్లు ఎందుకు చెల్లిస్తున్నారు?

**పెన్ పవర్ డెస్క్:** భారత్ వంటి ఇతర దేశాల్లో కృత్రిమ మేధ సేవల కోసం అమెరికన్ వనరులను ఉపయోగిం చడాన్ని ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో విమర్శించారు. చాట్‌జీపీటీ వంటి ప్లాట్‌ఫామ్‌లు అమెరికా భూభాగంపై ఇక్కడి విద్యుత్తును ఉపయోగించి పనిచేస్తున్నాయని.. కానీ, భారత్ వంటి దేశాల్లో పెద్ద సంఖ్యలో వినియోగదారులకు సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. ఓ అమెరికన్ ఛానల్‌లో

వివరాలు 2లో..



## నేతలారా.. ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి

- అమ్ముడుపోయిన 'కోటరీల' మధ్య 'బందీలుగా' ఉన్న నాయకులారా ఆలోచించుకోండి: విజయసాయిరెడ్డి
- ప్రజా నాయకులకు విజయసాయిరెడ్డి సంచలన హెచ్చరిక
- వెనెజువెలా అధ్యక్షుడి ఉదంతాన్ని గుర్తు చేసిన వైనం
- అమ్ముడుపోయిన కోటరీల వల్ల ప్రమాదమని వ్యాఖ్య
- కోటరీల మధ్య నేతలు బందీలుగా ఉన్నారంటూ ఘాటు విమర్శ

**పెన్ పవర్ డెస్క్:**రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు ప్రజా నాయకులు తమ చుట్టూ ఉన్న కోటరీల మధ్య బందీలుగా ఉన్నారని, భవిష్యత్తులో వారికి ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు.వెనెజువెలాలో భారీ ప్రజాదరణ ఉన్న అధ్యక్షుడిని, ఆయన భార్యను అమెరికా సులువుగా ఎత్తుకుపోయిందని గుర్తు చేశారు. అధ్యక్షుడి చుట్టూ ఉన్న ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఇంటెలిజెన్స్ చీఫ్‌లు అమ్ముడుపోవడమే దీనికి కారణమని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. భారీ సైన్యం, యుద్ధ విమానాలు ఉన్నా ఎలాంటి ప్రతిఘటన లేకుండా ఇది జరిగిందంటే దానికి కారణం "వారంతా అమ్ముడు పోవటమే కదా" అని ట్వీట్ చేశారు.

వివరాలు 2లో..



## బాంబు బెదిరింపు... ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

- ఇండిగో విమానానికి బాంబు బెదిరింపుతో కలకలం
- ఢిల్లీ నుంచి బాగ్డోగ్రా వెళుతుండగా లక్నోకు మళ్లింపు
- విమానం టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై బెదిరింపు నోట్
- ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని వెల్లడి
- బాంబ్ స్క్వాడ్‌తో విమానంలో విస్తృత తనిఖీలు

వివరాలు 2లో..

## ట్రంప్ మమ్మల్ని ఫూల్స్ ని చేశాడు ఇరాన్ నిరసనకారుల తీవ్ర ఆగ్రహం

- ఇరాన్ లో నిరసనకారులకు ట్రంప్ మద్దతు
- దాంతో మరింత రెచ్చిపోయి ఆందోళనలు చేసిన నిరసనకారులు
- ప్రభుత్వ అణచివేతలో 15,000 మంది మరణించారని ఆరోపణలు
- ట్రంప్ మాట మార్చి వెనక్కి తగ్గడంతో ప్రజల ఆగ్రహం
- తమను బలిపశువులను చేశారంటూ ట్రంప్‌పై ఇరానియన్ల విమర్శలు
- ఆర్థిక సమస్యలతో మొదలై రాజకీయ రూపుదాల్చిన ఆందోళనలు

**పెన్ పవర్ డెస్క్:**ఇరాన్‌లో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక నిరసనల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమను నమ్మించి మోసం చేశాడని, ద్రోహానికి పాల్పడ్డాడని అక్కడి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్ ఇచ్చిన హామీలను నమ్మి తాము రోడ్లపైకి వస్తే, ఆయన తమను ఫూల్స్ ని చేశాడని, మాట మార్చి తమను

వివరాలు 2లో..



## వైసీపీ హయాంలో పల్నాడులో రక్తం ప్రవహిస్తే, ఇప్పుడు పొలాలకు నీళ్లు పారుతున్నాయి

- వైసీపీ నేతలపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి ఫైర్
- వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులుముతున్నారంటూ ఆగ్రహం
- పల్నాడు ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- కుట్రల వల్లే వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని విమర్శలు



**పెన్ పవర్ డెస్క్:**గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పల్నాడులో రక్తం ఏరులై పారితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో పంట భూములకు సాగునీరు పారుతోందని పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడులో ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ఆయన ఆదివారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి

వివరాలు 2లో..




## ఏపీ సమాచార కమిషన్‌కు కొత్త సారథులు... చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు

- ఆర్టీఐ కమిషన్‌కు నూతన నియామకాలు.. ఐదుగురు కమిషనర్ల ఎంపిక
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్
- ముఖ్యమంత్రి నేతృత్వంలోని కమిటీ సిఫార్సులకు గవర్నర్ ఆమోదం
- నూతన కమిషనర్లు మూడేళ్లు లేదా 65 ఏళ్ల వయసు వరకు పదవిలో కొనసాగింపు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్‌టీఐ) కమిషన్‌కు ప్రభుత్వం కొత్త సారథు లను నియమించింది. ప్రధాన సమాచార కమిషనర్‌గా (సీఐసీ)

వివరాలు 2లో..

## ఆరుగురు మావోయిస్టులు మృతి

## కొనసాగుతున్న ఎదురు కాల్పులు..

**పెన్ పవర్ డెస్క్:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, పోలీసు బలగాలకు మధ్య ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. కాల్పుల్లో ఇప్పటివరకు ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం. నేషనల్ పార్క్ అడవుల్లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు, పశ్చిమ సబ్ జోనల్

వివరాలు 2లో..



## సినీ, రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర.. పేదల ఆకలి తెలిసిన నాయకుడు



- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద నివాళులర్పించిన నందమూరి కుటుంబం
- సినీ, రాజకీయాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారన్న బాలకృష్ణ
- బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని గుర్తుచేసుకున్న బాలయ్య
- ఎన్టీఆర్ స్ఫూర్తితోనే టీడీపీ ముందుకు సాగుతోందని వెల్లడి

వివరాలు 2లో..




## ప్రైవేట్ స్కూల్ ఫీజులు ఎలా పడితే అలా పెంచితే కుదరదు.. త్వరలో కొత్త చట్టం

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణలో ప్రైవేట్ స్కూల్ ఫీజుల పెంపుపై కళ్లెం వేసేందుకు సిద్ధమైంది ప్రభుత్వం. ఎలా పడితే అలా పెంచి విద్యార్థుల ను, తల్లిదండ్రు లను ఇబ్బందులకు గురిచేయకుండా కట్టడి చేయనుంది. అందులో భాగంగా కొత్త చట్టం తీసుకొచ్చేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది. ఫీజులు ఏటేటా పెంచకుండా రెండేళ్లకు ఒకసారి 8 శాతం లోపు పెంచుకునేలా చట్టం తీసుకురా నుంది. ఫీజుల పెంపు కోసం రాష్ట్ర ఫీ రెగ్యులేటరీ కమిటీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. 8 శాతం లిమిట్ కు లోబడి పెంచేందుకు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# బ్రేకులు ఫెయిల్

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారు. కానీ ఆయన శ్రమను ప్రజలు గుర్తిస్తున్నారు కానీ ఎమ్మెల్యేలు మాత్రం గుర్తించడం లేదు. ఎక్కువ మంది శాసనసభ్యులు తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటూ హెచ్చరికలు చేస్తున్నప్పటికీ వారి వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు నిజంగా దోపిడీకి దిగుతున్నారన్న విమర్శలు సొంత పార్టీ కార్యకర్తల నుంచే వినిపిస్తున్నాయి. గతంలో ప్రధాన మీడియా ద్వారా వచ్చే విమర్శలు.. ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా వస్తున్నాయి.

**మందలించారంటూ...**

ఇటీవల మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి అందిన నివేదిక మేరకు దాదాపు 48 మంది ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేదని, ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదని స్పష్టం చేసింది. అయితే వారిని చంద్రబాబు హెచ్చరించినట్లుగా వార్తలు వచ్చినప్పటికీ ఎమ్మెల్యే పనితీరు మాత్రం గాడిన పడలేదన్నది వాస్తవం. ఎందుకంటే ప్రతి పనికీ పర్సంటేజీలు. ప్రతి కార్యక్రమంలో అవినీతి. సొంత పార్టీ నేతలను కూడా వారు వదలకుండా దోపిడీకి తెరతీస్తున్నారన్న విమర్శలున్నాయి. చంద్రబాబు చూసీ చూడనట్లు వ్యవహరించడం వల్ల, లోకేశ్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఎమ్మెల్యేలు కొందరు నిర్భీతిగా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ప్రచారం పార్టీలోనే జరుగుతుంది.

**అనేక మంది ఎమ్మెల్యేలపై...**

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్నిల మధ్య తలెత్తిన వివాదంలోనూ ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కొలికపూడి శ్రీనివాసరావు ఎంపీపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. అయినా సరే ఆయనను పిలిచి మందలించిన సందర్భం లేదు. అలాగే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్ ప్రసాద్ విషయంలో కానీ, ఉత్తరాంధ్ర జిల్లాలోని కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై అక్కడి కార్యకర్తలే నేరుగా ఆరోపణలు చేస్తున్నారు. అయినా పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదు. ఇప్పటికే ఎమ్మెల్యేల పనితీరుతో పార్టీ బాగా డ్యామేజీ అయింది. ఇక రానున్న కాలంలో ఇలాంటి మెతక వైఖరిని అవలంబిస్తే మాత్రం ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో టీడీపీ కి నష్టం తప్పదన్న సంకేతాలు ఆ పార్టీ కార్యకర్తల నుంచే వినిపిస్తున్నాయి.

# నేతలారా.. ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి

- మొదటి పేజి తరువాయి

ఈ ఉదంతాన్ని ఉదాహరణగా చూపుతూ, "అమ్ముడు పోయిన కోటరీల మధ్య బందీలుగా ఉన్న ఓ ప్రజా నాయకులారా ఆలోచించుకోండి. భవిష్యత్తులో ఇక్కడ మీకూ ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి!" అని ఆయన తన పోస్టులో ఘాటుగా హెచ్చరించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో విజయసాయిరెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. విజయసాయిరెడ్డి గతంలో పార్టీకి రాజీనామా చేసే సమయంలో, జగన్ పై విమర్శలు చేయడం తెలిసిందే. జగన్ చుట్టూ ఉన్న కోటరీ ఆయనను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు. ఈ క్రమంలో, వెనెజువెలా ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, విజయసాయిరెడ్డి "కోటరీ" అంటూ ట్వీట్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఏపీ సమాచార కమిషన్‌కు కొత్త సారథులు...

- మొదటి పేజి తరువాయి

ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురిని సమాచార కమిషనర్లుగా నియమించారు. వీరిలో వి. శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న (అనంతపురం), ఒంటేరు రవిబాబు (కడప), పరవాడ సింహాచలం నాయుడు (విశాఖపట్నం) ఉన్నారు. నియమితులైన వారంతా న్యాయవాద వృత్తికి చెందిన వారు కావడం గమనార్హం. ఈ కొత్త కమిషనర్లు మూడేళ్ల పాటు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు (ఏది ముందైతే అది) పదవిలో కొనసాగుతారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన, మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ నియామకాలను ఖరారు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం కమిషన్‌లో ముగ్గురు సభ్యులు ఉండగా, తాజా నియామకంతో కమిషన్ బలం గణనీయంగా పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని, ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# ఏపీ రాజధాని అమరావతే

- మొదటి పేజి తరువాయి

గర్వంగా, కాలర్ ఎగరేసి 'అమరావతి' అని చెప్పుకుందాం. ఇది మనందరి రాజధాని, ప్రజా రాజధాని, దేవతల రాజధాని" అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

**యుగపురుషుడికి నివాళి**

ఎన్టీఆర్ తెలుగు జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఏకైక నాయకుడని చంద్రబాబు కొనియాడారు. "ఎన్టీఆర్ మనకు భౌతికంగా దూరమై 30 ఏళ్లు గడిచినా, ఆయన స్ఫూర్తి మనతోనే ఉంది. ఒకప్పుడు మదరాసీలుగా పిలవబడిన తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆయన ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తుకు తీసుకెళ్లారు. పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన యుగపురుషుడు ఆయన. విద్యావంతులను, మేధావులను రాజకీయాల్లోకి ఆహ్వానించి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు" అని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.

**ఎన్టీఆర్ బాటలోనే సంక్షేమం**

ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ పథకాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తి అని చంద్రబాబు తెలిపారు. "ఆనాడు ఆయన రూ.2కే కిలో బియ్యం ఇచ్చి దేశంలో ఆహార భద్రతకు నాంది పలికారు. నేడు మేము అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. ఆయన రూ.35తో ప్రారంభించిన పింఛనును ఇప్పుడు రూ.4 వేలకు పెంచి గౌరవంగా అందిస్తున్నాం. ఆయన చూపిన బాటలోనే పేదలకు పక్కా ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇటీవల 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించాం, ఉగాది నాటికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం" అని వివరించారు.

**భూ హక్కులకు తిరుగులేని భరోసా**

ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. నాడు ఎన్టీఆర్ భూ రికార్డుల్లో పారదర్శకత కోసం మునసబు, కరణం వ్యవస్థను రద్దు చేస్తే, గత పాలకులు కొత్త అధికారులను సృష్టించి ప్రజల ఆస్తులు కొట్టేయాలని చూశారు. వారి కుట్రలను భగ్నం చేశాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నాం. రీ-సర్వేను పక్కాగా పూర్తిచేసి, బ్లాక్ చైన్, క్యూఆర్ కోడ్ టెక్నాలజీతో భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయకుండా పటిష్టమైన భద్రత కల్పిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.

**అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యం**

రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే తమ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. నిన్ననే కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. ఇదీ తెలుగువారి సత్తా. కానీ కొందరు దీన్ని కూడా 'క్రెడిట్ చోరీ' అని విమర్శిస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం కోసం మేము 2,500 ఎకరాలు సేకరిస్తే, గత ప్రభుత్వం ఐదేళ్లు దాన్ని పక్కన పడేసింది. అమరావతిని స్మశానం అన్నారు. వారి క్రెడిట్ అంతా ఇసుక, మద్యం, మైనింగ్, డ్రగ్స్, గంజాయి మాత్రమే" అని ఆయన విమర్శించారు.

**జలయజ్ఞానికి పునరంకితం**

ఎన్టీఆర్ స్ఫూర్తితోనే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "ఎన్టీఆర్ హయాంలో తెలుగుగంగ, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు పునాది పడింది. మేము అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని జలకళతో నింపుతాం. ఈ ఏడాదిలోనే వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను పూర్తి చేసి చూపిస్తాం. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. శ్రీకాకుళంలోని వంశధార నుంచి నెల్లూరులోని పెన్నా వరకు నదులను అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం" అని ప్రకటించారు.

**శాంతిభద్రతలపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చంద్రబాబు హెచ్చరించారు. "రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను టీడీపీ అంతం చేసింది. ఇప్పుడు కొంతమంది పొలిటికల్ రౌడీలు తయారయ్యారు.

ముఖ్యంగా పల్నాడులో గిల్లికజ్జాలు పెట్టుకుని రెచ్చగొడుతున్నారు. ఇలాంటివి మా దగ్గర నడవవు. నా దగ్గర తోక తిప్పలేరు. రాజకీయ ముసుగులో అరాచకాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే పట్టుకొచ్చి బట్టలూడదీస్తాం. పల్నాడును ప్రక్షాళన చేసి శాంతియుత ప్రాంతంగా మారుస్తాం" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

**కార్యకర్తలే బలం.. కేంద్రంతో సమన్వయం**

కోటి మంది కార్యకర్తలున్న టీడీపీకి దేశంలో ఏ పార్టీకి లేనంత బలముందని చంద్రబాబు అన్నారు. "కష్టకాలంలో జై టీడీపీ, జై సీబీఎన్ అని నినదించిన కార్యకర్తలకు నా జీవితాంతం రుణపడి ఉంటాను. వారిని గౌరవంగా చూసుకునే బాధ్యత నాది" అని భరోసా ఇచ్చారు. జాతీయ రాజకీయాల్లో టీడీపీ ఎప్పుడూ కీలక పాత్ర పోషించిందని, ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, తాము కూడా కేంద్రానికి అదే స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. "దేశం బాగుండాలి, రాష్ట్రం ముందుండాలి, తెలుగుజాతి అన్నింటా ముందుండాలన్నదే నా ఆకాంక్ష" అని తన ప్రసంగాన్ని ముగించారు.

## బాంబు బెదిరింపు... ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

ఇండిగో విమానంలో బాంబు ఉందంటూ వచ్చిన బెదిరింపుతో తీవ్ర కలకలం రేగింది. ఢిల్లీ నుంచి బెంగాల్ లోని బాగ్డోగ్రా వెళుతున్న విమానాన్ని అత్యవసరంగా లక్నోకు మళ్లించారు. ఈ ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఆ సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో సహా మొత్తం 238 మంది ఉన్నారు.

వివరాల్లోకి వెళితే, ఇండిగో విమానం 6జు-6650 ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బాగ్డోగ్రాకు బయలుదేరింది. విమానం గాల్లో ఉండగా, టాయిలెట్‌లోని ఒక టిష్యూ పేపర్‌పై బాంబు ఉన్నట్లు చేతితో రాసిన బెదిరింపు నోట్‌ను సిబ్బంది గుర్తించారు. వెంటనే పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ూుజ)ని ఉదయం 8:46 గంటలకు అప్రమత్తం చేశారు. అధికారుల సూచన మేరకు విమానాన్ని సమీపంలోని లక్నో విమానాశ్రయానికి మళ్లించారు. ఉదయం 9:17 గంటలకు విమానం లక్నోలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అనంతరం విమానాన్ని వెంటనే ఐసోలేషన్ బేకు తరలించి ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు. సమాచారం అందుకున్న బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, సీఐఎస్ఎఫ్ బృందాలు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయి. ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు.

ఈ ఘటనపై ఇండిగో ఎయిర్‌లైన్స్ స్పందించింది. ప్రయాణికుల భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తున్నామని తెలిపింది. ప్రయాణికులకు తాత్కాలికంగా అసౌకర్యం కలగకుండా ఆహారం, ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని సంస్థ ప్రతినిధి వివరించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## సినీ, రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర.. పేదల ఆకలి తెలిసిన నాయకుడు

దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్ కుమారుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఏపీ సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ, సుహాసిని తదితరులు పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ తనదైన చెరగని ముద్ర వేశారని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన బాలకృష్ణ, ఎన్టీఆర్ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. "మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరం. ఆ లక్షణాలు ఎన్టీఆర్‌లో పుష్కలంగా ఉన్నాయి. సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఆయన బతికే ఉంటారు. సినిమాల్లో ఎవరూ చేయలేని పాత్రలు చేసి, నటనలో పరకాయ ప్రవేశంతో ఎన్నో ప్రయోగాలు చేశారు" అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయాల్లో సంచలనం సృష్టించారని, రాజకీయాలను కొందరికే పరిమితం కాకుండా అందరికీ చేరువ చేశారని తెలిపారు.

పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు కాబట్టే బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచారని బాలకృష్ణ అన్నారు. అప్పట్లో ఆయన తీసుకొచ్చిన పథకాలే ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయని చెప్పారు. తెలుగు గంగ, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులతో ప్రజలకు మేలు చేశారని, ఆయన స్ఫూర్తితోనే టీడీపీ ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ.. తెలుగువారి గుండెచప్పుడు, కళామతల్లి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని, తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు.

## భారత్‌లో ఏఐ సేవలకు అమెరికన్లు ఎందుకు చెల్లిస్తున్నారు?

- మొదటి పేజి తరువాయి

వైట్ హౌస్ మాజీ ప్రధాన వ్యూహకర్త స్టీవ్ బానన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో నవారో ఈమేరకు వ్యాఖ్యలు చేశారు. "భారత్‌లో ఏఐ సేవల కోసం అమెరికన్లు ఎందుకు డబ్బులు చెల్లిస్తున్నారు? చాట్‌జీపీటీ అమెరికా గడ్డపై పనిచేస్తోంది. ఇక్కడి విద్యుత్తును ఉపయోగిస్తోంది. కానీ, భారత్, చైనా ఇలా ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో పెద్దఎత్తున వినియోగదారులకు సేవలు అందిస్తోంది" అని నవారో వ్యాఖ్యానించారు. అదే విధంగా అమెరికాలో వ్యవసాయ భూముల కొనుగోళ్లపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ సంస్థలు స్థానిక వ్యవసాయ భూములను వాస్తవ ధర కంటే పది రెట్లు ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నాయని ఆరోపించారు. ఇటువంటి ధోరణులు అమెరికాలో ఆహార ధరల పెంపునకు కారణం కావొచ్చన్నారు.

అమెరికా (ఖూూ)తో వాణిజ్యం, రష్యాతో కొనసాగిస్తున్న విధానాలపై భారత్‌ను లక్ష్యంగా చేసుకుని నవారో గతంలోనూ పలు సందర్భాల్లో విమర్శలు గుప్పించారు. భారత్ అత్యధిక సుంకాలు విధించడం వల్ల అమెరికా ఉద్యోగాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. లాభం కోసమే ఆ దేశం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందని, ఉక్రెయిన్‌తో మాస్కో చేస్తున్న యుద్ధాన్ని పోషిస్తోందని నోరు పారేసుకున్నారు. భారత్ ఈ వ్యాఖ్యలను కొట్టిపారేసింది. రష్యా (=బంంఖు) నుంచి తాము చమురు కొనుగోలు చేస్తోంది కేవలం ఇంధన భద్రత కోసమేనని పేర్కొంది.

## వైసీపీ హయాంలో పల్నాడులో రక్తం ప్రవహిస్తే, ఇప్పుడు పొలాలకు నీళ్లు పారుతున్నాయి

- మొదటి పేజి తరువాయి

ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన చిన్న ఘర్షణకు రాజకీయ రంగు పులిమి, టీడీపీపై బురద చల్లేందుకు వైసీపీ కుట్రలు పన్నుతోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఫ్యాక్షన్, అక్రమ మైనింగ్, దౌర్జన్యాలతో పల్నాడు ప్రాంతం వల్లకాడుగా మారిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గురజాల నియోజకవర్గంలోని మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన 300 మంది భయంతో ఊరు విడిచి పారిపోయారని గుర్తుచేశారు. ఒక్క పిన్నెల్లి గ్రామంలోనే జగన్ ఐదేళ్ల పాలనలో 12 మందిని హత్య చేశారని, వారిలో ఎస్సీ, బీసీలు కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ కోసం తవ్విన గుంతల్లో పడి ఏడెనిమిది మంది చనిపోయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. బాధితులను పరామర్శించడానికి ప్రతిపక్ష నేతగా చంద్రబాబు పల్నాడుకు వస్తే, ఆయనను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గతంలో ఊరు విడిచి వెళ్లిన వారంతా ధైర్యంగా తిరిగి గ్రామాలకు వస్తున్నారని గొట్టిపాటి తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక పల్నాడు రైతులకు సాగునీటి కష్టాలు తీర్చామని, పొలాలకు నీటిని అందిస్తున్నామని వివరించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలన్నదే చంద్రబాబు ఆశయమని అన్నారు.

వైసీపీ కుట్రపూరిత, విధ్వంసకర రాజకీయాల వల్లే ప్రజలు ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని, అయినా వారికి బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. అక్రమ సంపాదనతో పుట్టిన పార్టీ వైసీపీ అని, తెలుగోడి

ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించిందని ఆరోపించారు. గ్రామాల్లో జరిగే హత్యలకు రాజకీయ రంగు పులిమి, ఎవరు చనిపోతారా అని ఎదురుచూస్తూ లబ్ధి పొందాలని వైసీపీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొందని, దీనికి ఎవరు భంగం కలిగించినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై ఉక్కుపాదం మోపుతామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఫ్యాక్షన్ లేని పల్నాడును నిర్మించి, ప్రతి రైతు కుటుంబంలో ఒక ఉద్యోగం కల్పించడమే తమ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి పునరుద్ఘాటించారు.

## ప్రైవేట్ స్కూల్ ఫీజులు ఎలా పడితే అలా పెంచితే కుదరదు..

- మొదటి పేజి తరువాయి

మాత్రమే అనుమతి ఉంటుంది. ఒక స్కూలుకు ఫీజు నిర్ణయించే ముందు ముఖ్యమైన డాక్యుమెంట్లు, స్కూల్ కు వస్తున్న రెవెన్యూ, ఆదాయం, ఖర్చుల వివరాలను పరిశీలించి కమిటీ అనుమతించనుంది. ప్రైవేట్, కార్పోరేట్ స్కూల్స్ ఫీజుల పెంపు నియంత్రణకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి చేరింది. వచ్చే కేబినెట్ మీటింగ్ లో దీనిపై చర్చించనున్నారు. రాష్ట్రంలో ఉన్న11 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఎక్కువ భాగం ఉన్న బడ్జెట్ స్కూల్స్ ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయి. ఏడాదికి 5 శాతం చుకునేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి. రెండు సంవత్సరాలకు ఒకసారి ఎనిమిది శాతం ఫీజు పెంపుదల అనేది ఆమోదయోగ్యం కాదని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ చెబుతోంది. పెరుగుతున్న ధరలు, ఖర్చులు, టీచర్లు, సిబ్బంది జీతాల పెంపుదల.. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఏడాదికి ఒకసారి 5 శాతం ఫీజులు పెంచుకునేలా అనుమతివ్వాలని కోరుతున్నాయి. తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో, ప్రైవేట్ ప్రొఫెషనల్ కాలేజీలకు ఫీజులను నిర్ణయించే తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ తరహాలో, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి 10 నుండి 15 శాతం ఫీజు పెంపును సిఫార్సు చేసింది. ఫీజు పెంపు కోసం, రాష్ట్ర స్థాయిలో సుప్రీంకోర్టు లేదా హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ ఫీజు రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కమిషన్ సిఫార్సు చేసింది. ఈ కమిటీలో సీనియర్ విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, పాఠశాల నిర్వహణ సభ్యులుగా ఉండాలని సూచించింది. కలెక్టర్ నేతృత్వంలో జిల్లా వారీగా ఫీజు నియంత్రణ కమిటీని కూడా కమిషన్ సిఫార్సు చేసింది. కన్జ్యూమర్ ఇండెక్స్ ను పరిగణనలోకి తీసుకుని ఫీజు పెంపు ప్రతిపాదించడమే కాకుండా, కమిషన్ మూడు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధిని సూచించింది.

## ట్రంప్ మమ్మల్ని ఫూల్స్ ని చేశాడు

- మొదటి పేజి తరువాయి

నట్టేట ముంచాడని ఆవేదన చెందుతున్నారు. ఇరాన్‌లో ఆర్థిక సమస్యలపై మొదలైన ఆందోళనలు ప్రభుత్వ మార్పు డిమాండ్‌తో ఉద్ధృతంగా మారినప్పుడు, ట్రంప్ సోషల్ మీడియా వేదికగా నిరసనకారులకు మద్దతు ప్రకటించారు. "త్వరలోనే సహాయం అందుతుంది" అని, శాంతియుత నిరసనకారులపై హింసకు పాల్పడితే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. దీంతో అమెరికా సైనిక చర్య తీసుకుంటుందనే ఆశతో చాలామంది నిరసనల్లో పాల్గొన్నారు. అయితే, ఇరాన్ ప్రభుత్వం ఈ నిరసనలను ఉక్కుపాదంతో అణచివేసింది. స్నైపర్ ఫైరింగ్, మెషీన్ గన్లతో జరిపిన దాడుల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని (దాదాపు 15,000 మంది మరణించారని అంచనా) నివేదికలు వచ్చాయి. అయితే, ట్రంప్ తన వైఖరిని మార్చుకుని, ఇరాన్ ప్రభుత్వం హత్యలు ఆపేస్తామని హామీ ఇచ్చిందని, సైనిక చర్య ఉండదని ప్రకటించారు. ఈ పరిణామంతో నిరసనకారులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ట్రంప్ చర్యలపై ు×వీజు పత్రికతో పలువురు ఇరానియన్లు తమ ఆవేదనను పంచుకున్నారు. "ఈ 15,000 మరణాలకు ట్రంపే బాధ్యుడు. ఆయన పోస్టులు చూసే చాలామంది రోడ్లపైకి వచ్చారు" అని టెహ్రాన్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త అన్నారు. "ట్రంప్ మమ్మల్ని యుద్ధంలో బలిపశువులుగా వాడుకున్నారు. మా కాళ్ల కింద నుంచి నేల లాగేశారు" అని మరికొందరు ఆరోపించారు.

వాస్తవానికి, దేశంలో కరెన్సీ విలువ పడిపోవడం, ధరల పెరుగుదల వంటి ఆర్థిక సమస్యలతో ఈ నిరసనలు మొదలయ్యాయి. అయితే, ఇవి క్రమంగా ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలుగా మారాయి. ఇరాన్ అధికారులు మాత్రం ఈ నిరసనలను అమెరికా కుట్రగా అభివర్ణిస్తున్నారు. ట్రంప్ తీరుతో ఇరాన్ ప్రజల్లో ఆయనపై తీవ్ర అపనమ్మకం నెలకొంది.

## ఆరుగురు మావోయిస్టులు మృతి

- మొదటి పేజి తరువాయి

బ్యూరో ఇన్‌ఛార్జి సున్నం చంద్రయ్య ఎలియాస్ పాపారావు.. నేషనల్ పార్క్ ఏరియా కమిటీ చీఫ్ దిలీప్ బెడ్జా ఉన్నారని నిఘావర్గాలకు సమాచారం అందడంతో బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నేషనల్ పార్క్ ఏరియా కమిటీ చీఫ్ దిలీప్ బెడ్జా సహా నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు బీజాపుర్ ఎస్పీ జితేంద్రకుమార్ తెలిపారు. ఓ మహిళా మావోయిస్టు సహా నలుగురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో దిలీప్ బెడ్జా ఉన్నట్లు గుర్తించారు. అదే ప్రాంతంలో ఇవాళ జరిగిన ఎదురుకాల్పుల్లో మరో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలం నుంచి ఏకే 47, 303 రైఫిల్, ఇన్సాస్, రైఫిల్‌తో పాటు భారీగా పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# మహిళలకు చీరల పంపిణీ

శారదనికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ మత్స్యరాజు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 18.** మండలంలో గల బంగారుమెట్ట గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా విశాఖ పోర్ట్ ఎంప్లాయ్ తలారి జానకిరావు సౌజన్యంతో మహిళలకు చీరలను పంపిణీ చేసినట్లు ముంచంగిపుట్టు శారదనికేతన్ ప్రిన్సిపాల్ సిహెచ్ మత్స్యరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ.. ప్రతి ఏటా సంక్రాంతి పండగ సందర్భంగా తలారి జానకిరావుయొక్క మాతృమూర్తి తలారి పార్వతమ్మ జ్ఞాపకార్ధంగా గత ఆరు ఏళ్ల నుండి మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నారన్నారు. సంక్రాంతి సందర్భంగా చీరలు పంపిణీ చేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తనరి జానకిరావు, గ్రామ పెద్ద కోడా చంద్రుబాబు, తలారి లక్ష్మణ్, కొర్ర రాజారావు, కోడా ప్రసారావు, కోడా మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## మద్యాంధ్రప్రదేశ్"గా మారుతున్న ఆంధ్రప్రదేశ్

.వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నిమ్మక గోపాల్



**గుమ్మలక్ష్మీపురం జనవరి 18,పెన్ పవర్.** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి, కేవలం ఆదాయమే పరమావధిగా మద్యం ఏరులై పారిస్తోంది.ఎన్నికల ముందు మద్యం ధరలుతగ్గిస్తామని,నాణ్యమైన మద్యం అందిస్తామని నమ్మబలికిన చంద్రబాబు నాయుడు ,నేడు రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి నిమ్మక గోపాల్ దుయ్యాబట్టారు.గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఆదివారం నాడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ధరలతో అల్లాడుతున్న సామాన్యుడిపై తాజాగాప్రతి మద్యం సీసాపై రూ. 10 నుంచి 20 రూపాయలు చొప్పున అదనపు ధరలు తీసుకోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు.దీని ద్వారా ప్రభుత్వం ఏడాదికి దాదాపు రూ.1,392 కోట్ల అదనపు రాబడిని ప్రజల ముక్కు పిండి వసూలు చేయాలని చూడటం సిగ్గుచేటన్నారు.పేదవాడికి రూ.99 కే క్వార్టర్ ఇస్తున్నామని కూటమి ప్రభుత్వం గొప్పలు చెబుతూ,ఊరూరా బెల్ట్ షాప్ లు పెంచి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నారన్నారు.తక్కువ ధరకె మద్యం ఎరవేసి యువతను మత్తుకు బానిసలను చేస్తున్నారని గోపాల్ విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా3,736 దుకాణాల ద్వారా వేల కోట్ల రూపాయల దందాను ప్రోత్సహిస్తున్నారు.ప్రభుత్వం అధికారికంగా దుకాణాలు పెంచడమే కాకుండా,గ్రామ గ్రామాన 'బెల్ట్ షాపులు'పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.బెల్ట్ షాపులు నియంత్రణ చేయాల్సిన ప్రభుత్వం కళ్లు మూసుకుని మద్యం విక్రయాల జోరును దారుణమన్నారు.అక్టోబర్ 2024 నుండి అక్టోబర్ 2025 మధ్య కాలంలో కేవలం ఎక్సైజ్ ద్వారా రూ. 8,000 కోట్ల టార్గెట్ పెట్టుకోవడం ప్రభుత్వ ప్రాధాన్యతలను తెలియజేస్తోంది,ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ అని చెప్పి, "మద్యాంధ్రప్రదేశ్"గా మార్చడం చంద్రబాబు మార్క్ పాలనా కనిపిస్తుంది అని తక్షణమే పెంచిన మద్యం ధరలను తగ్గించాలి.గ్రామాల్లోవిచ్చలవిడిగా వెలసిన బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలి.మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమ పథకాలకు కాకుండా,మద్యపాన నియంత్రణకు మరియు విముక్తి కేంద్రాల ఏర్పాటుకు వెచ్చించాలి.ప్రజల ప్రాణాలతో,కుటుంబాల గౌరవంతో వ్యాపారం చేయడం మానుకోవాలి.లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఈ సందర్భంగా గోపాల్ హెచ్చరించారు.

# చెరువుల్లో చెత్త.. ప్రజల ఆరోగ్యంపై ముప్పు





శృంగవరపుకోట మండలంలో పెరుగుతున్న జలవాయు కాలుష్యం

**శృంగవరపుకోట, పెన్ పవర్, జనవరి 18 :** శృంగవరపుకోట మండలంలోని పలు గ్రామ పంచాయితీలు చెరువులు, కాలువలను చెత్తకుప్పలుగా మారుస్తున్నాయని పర్యావరణవేత్త, న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చెరువుల్లోకి ప్లాస్టిక్, పాలిథిన్ తదితర వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారబోస్తుండటంతో జల కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆయన హెచ్చరించారు. మండలంలోని సీతంపేట మాలివాని చెరువు, పోతనపల్లి జంక్షన్ కల్వర్టు వద్ద కాలువ, కొత్తూరు చెరువు, ధర్మవరం కోమటి చెరువు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలోని పంట కాలువ చెరువు, అలాగే శృంగవరపుకోట పరిధిలోని కుళ్ల కోనేరు, బావు చెరువుల వద్ద పెద్ద ఎత్తున చెత్తను పారబోస్తున్నట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలకు నిత్యం నిప్పు పెట్టడంతో పరిసర ప్రాంతాలు పొగమయంగా మారుతున్నాయని చెప్పారు.

ఈ చర్యల వల్ల నీటి వనరుల సహజ సౌందర్యం దెబ్బతినడమే కాకుండా, జలపర్యావరణ వ్యవస్థల సున్నితమైన సమతుల్యం పూర్తిగా భగ్నమవుతోందన్నారు. ఉపరితల జలాలతో పాటు భూగర్భ జలాలు కూడా కాలుష్యానికి గురవుతున్నాయని, ప్లాస్టిక్ చెత్త నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి ఆక్సిజన్ స్థాయిని తగ్గిస్తోందని వివరించారు. ఫలితంగా చేపలు, ఇతర జలచర జీవులు అనారోగ్యానికి గురై జీవ వైవిధ్యం నశిస్తున్నదని తెలిపారు. చెరువుల నుంచి కాలువల ద్వారా వ్యవసాయ భూములకు చేరుతున్న కలుషిత నీటితో పంటలు విషమయమవుతున్నాయని, దీని ప్రభావం మానవులు, పాడి పశువుల ఆరోగ్యంపై తీవ్రంగా పడుతున్నదన్నారు. ప్లాస్టిక్ నుంచి విడుదలయ్యే బిపిఏ, థాలేట్లు, డయాక్సిన్లు, ఫ్యూరాన్లు వంటి విష రసాయనాలు దీర్ఘకాలిక వ్యాధులు, క్యాన్సర్లు, హార్మోన్ల అసమతుల్యతకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా నవజాత శిశువుల్లో ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. .అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల ఏర్పడుతున్న వాయు కాలుష్యం శ్వాసకోశ, నాడీ సంబంధిత వ్యాధులకు దారి తీస్తోందని తెలిపారు. రోజంతా పొగతో కూడిన వాతావరణంలో ప్రజలు జీవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ చర్యలు అవసరం ఈ సమస్యపై స్థానిక సంస్థలు, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని బొబ్బిలి రామకృష్ణ డిమాండ్ చేశారు. పలు గ్రామాల్లో నిరుపయోగంగా పడి ఉన్న చెత్త శుద్ధి కేంద్రాలను పునరుద్ధరించి వినియోగంలోకి తేవాలని, తడి చెత్తపొడి చెత్త వేర్పాటుపై పంచాయితీ సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. చెరువులు, కాలువల్లో వ్యర్థాలు పారబోకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నీటి వనరుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహనా సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే జల (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం1974, వాయు (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం1981, పర్యావరణ పరిరక్షణ చట్టం1986లను ప్రభుత్వం కఠినంగా అమలు చేసి, కాలుష్యానికి కారణమయ్యే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు.. మహా శక్తి





-స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 18) :** నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా చేపట్టిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అతిరథ మహారథులు హాజరయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా మున్సిపాలిటీలో 7.95 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, బుచ్చయ్య చౌదరిలు కలిసి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో సీనియర్ నేతలు అయ్యన్న, బుచ్చయ్య చౌదరిలు భావోద్వేగంతో ప్రసంగించారు స్వర్గీయ నందమూరి తారకరామారావుతో తమకున్న అనుబంధాన్ని ప్రజలతో పంచుకున్నారు. ముందుగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు కేవలం ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక మహాశక్తి అని కొనియాడారు.

నర్సీపట్నంలో ప్రభుత్వ ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, గురుకుల పాఠశాల వంటి ఎన్నో అభివృద్ధి పనులకు ఎన్టీఆర్ సహకరించారని గుర్తుచేసుకున్నారు. పౌరాణికమైనా, సాంఘీకమైనా ఏ పాత్ర వేసినా అందులో పరకాయ ప్రవేశం చేసి మెప్పించిన గొప్ప నటుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ప్రపంచ చరిత్రలో ఎన్టీఆర్కే దక్కుతుందన్నారు. మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా, ఆస్తిలో సగభాగం హక్కు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రూ. 400 కోట్లతో నర్సీపట్నాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని స్పీకర్ వెల్లడించారు. తాను చనిపోతే తన పార్థివ దేహంపై తెలుగుదేశం జెండా కప్పాలని, ఈ బలిఘట్టం స్మశాన వాటిక లోనే అంత్యక్రియలు జరగాలని తన కోరికను బహిరంగ సభలో వెల్లడించారు. 70 సంవత్సరాలు పూర్తయ్యాయని, ఇకపై ఎన్నికలలో పోటీ చేయనని, తుది శ్వాస విడిచే వరకు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ తమకు ఎన్టీఆర్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీకి సీనియర్ల అవసరం ఉందని, అయ్యన్నతో పాటు చివరి వరకు పార్టీ కోసం పని చేస్తానన్నారు. అయ్యన్న చేయవలసింది ఇంకా చాలా ఉందని, అప్పుడే ఇలా మాట్లాడవద్దని హితవు పలికారు. గత ప్రభుత్వంలో అసెంబ్లీలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, ఈసారి స్పీకర్ అయ్యన్నపాత్రుడు తనకు ఎక్కువ సమయం కేటాయించాలని సభాముఖంగా కోరారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన సమయంలో తాము చదువుకుంటున్నామని, ఆనాడు ఎన్టీఆర్ రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా తమ గ్రామం కూడా వచ్చారని గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో తమ గ్రామానికి రోడ్డు కూడా సరిగా లేదన్నారు. మాలాంటి రైతు బిడ్డలు, వెనుకబడిన వర్గాల వారు ఎంపీలు, మంత్రులు అయ్యారంటే అది ఎన్టీఆర్ దయవల్లేనని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, అనకాపల్లి జిల్లా టిడిపి కార్యదర్శి లాలం కాశీనాయుడు, జడ్పీటీసీ సుకల రమణమ్మ, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి లాలం శ్రీరంగస్వామి, స్థానిక మండల నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెత్త "వేస్ట్"కంపోస్ట్ పిట్స్

**ముడసర్లోవ పార్కులో గార్డెన్ వేస్ట్ కంపోస్టింగ్ పిట్స్ ఉన్న సంగతి అధికారులకు తెలుసా !**

**గుర్రాల పార్కుకు కోట్లు ఖర్చుకు రెడీ-పబ్లిక్ పార్క్ అభివృద్ధికి నోరేళ్లబెడతారు**






**విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 18:** వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన చరిత్ర ఈ పార్కు సొంతం, ఒకనాటి ఉద్యానవనం నేడు ప్రజాప్రతినిధుల అధికారుల నిర్లక్ష్యానికి చిరునామాగా మారింది,గతంలో వనభోజనాలకు పిక్నిక్ పార్కుగా పేరుగాంచిన ముడసర్లోవ పార్క్ నేడు కులసంఘాల బల నిరూపణలకు,రాజకీయ చర్చలకు,పుట్టినరోజులు పెళ్లిరోజులు జరుపుకునేందుకు వేదికైంది. ఇప్పటికే రోస్ గార్డెన్ పార్కు లో కోట్లు ఖర్చుపెట్టి గుర్రాల పార్కుకు కేటాయించడం, పిల్లలతో సందడిగా ఉండే పార్క్ చెత్తాచెదారాలతో మందు బాటిల్లు పేక ముక్కలు ఇతరవ్యర్థలతో ఆహ్లాదంగా ఉండే పార్క్ కంపు కొడుతుంది.

గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో"గార్డెన్ వేస్ట్ కంపోస్టింగ్ పిట్స్"నిర్మించింది. ఒక షెడ్ రెండు బావులను నిర్మించి పార్కులో గడ్డి ఆకులతో కంపోస్ట్ చేసేందుకు నిర్మాణం చేపట్టింది ఇంతవరకు బానే ఉంది కానీ కంపోస్టింగ్ పిట్స్ ఉపయోగించకపోవడంతో కాలీ మందు సీసాలు,పేకాట రాయుళ్లకు మందుబాబులకు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు వేదికైంది. ఇతర వ్యర్థాలు మురికి నీరుతో దోమలు వృద్ధి చెందుతున్నాయి, ప్రమాదశాత్తు కంపోస్టింగ్ పిట్స్ లో జారిపడినా ఎవరికి తెలియదు.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి పార్కు అభివృద్ధితోపాటు కంపోస్టింగ్ పిట్స్ లను అభివృద్ధి చేయాలని,పిల్లలు ఆడుకునేందుకు సౌకర్యాలు కల్పించాలని పర్యాటకలు కోరుతున్నారు.



# కాలబైరవుడికి మోని అమావాస్య సందర్భంగా మహాభిషేకం





**గాజువాక: పెన్ పవర్, జనవరి 18**
జీవీఎంసీ పరిధి 65వ వార్డు వాంబే కాలనీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కాలభైరవ స్వామికి మోని అమావాస్య సందర్భంగా మహాభిషేకం ప్రత్యేక హోమాలు పూజలు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిపించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ మోని అమావాస్య పితృదేవతలకు అత్యంత ప్రీతిపదమైన అమావాస్య కాలభైరవుడికి అభిషేకం హోమంలు చేయడం జరిగిందని దీనివల్ల పితృదేవులకు కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు , కలుగుతాయని స్వామివారిని కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని దృఢ సంకల్పంతో స్వామిని పూజిచేసి స్వామివారి కృపకు పాత్రులు అవుతారని అన్నారు. గాజువాక ప్రాంతంలో కాల బైరవ దేవస్థానం నిర్మించడం ఎంతో శుభదాయకమని కొనియాడారు పరిసర ప్రాంత ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని వారి కోరిన కోరికలు తీర్చుకోవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. పూజా కార్యక్రమం రాఘవేంద్ర శర్మ సారిధ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్ట్ ఏరియా సీఐ మహేష్ దంపతులు పెంటకోట రాజు,ఆలయ కమిటీ సభ్యులు కాలనీ భక్తులందరూ పాల్గొన్నారు.

## అంధుల గోల్ బాల్ ఛాంపియన్షిప్‌లో ఎపి కి ద్వితీయ స్థానం



**గాజువాక:పెన్ పవర్, జనవరి 18:** ఆంధ్రప్రదేశ్ మెన్స్ గోల్ బాల్ జట్టు 5వ జాతీయ సీనియర్ అంధుల గోల్ బాల్ ఛాంపియన్షిప్‌లో ద్వితీయ స్థానం సాధించడం చాలా గర్వకారణంగా ఉందని జట్టు మేనేజ్మెంట్ తెలిపారు

పాట్నా వేదికగా బిహార్ లో జనవరి 10 నుండి జనవరి 13 వరకు జరిగిన 5వ జాతీయ సీనియర్ అంధుల గోల్ బాల్ ఛాంపియన్షిప్‌లో బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెన్స్ అంధుల గోల్ బాల్ జట్టు పాల్గొని రెండవ స్థానం కైవసం చేసుకుందిని,- జట్టు కెప్టెన్ గా ముప్పాళ్ళ శేషగిర, వైస్ కెప్టెన్ మఇబ్రహీం ఖలీల్ మహమ్మద్ విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగి వ్యవహరించారని, ప్లేయర్స్: యు ఎస్ ఏ నరేంద్ర, టి సంతోష్, ఎం రోహిత్, యు గగన్ నేత్ర విద్యాలయ విశాఖ పట్నం విద్యార్థులు-మేనేజర్లు: జీ వి శివ, నాగరాజ్, నవీన్ కుమార్ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు.

బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి పెంచల నరసయ్య , సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ , సంఘం సభ్యుడు ఈ మురళి చింటూ గణపతి డి వాసు ఎం నాగేష్ ఈ విజయానికి గర్వపడుతున్నామని,

మొదటి లీగ్ రౌండ్ గుజరాత్ తో తలపడి ఆంధ్రప్రదేశ్ 5-8 ఆధిక్యం, రాజస్థాన్ తో తలపడి ఆంధ్ర ప్రదేశ్: 1-11 ఆధిక్యంతో
బీహార్ తో తలపడిన ఆంధ్రప్రదేశ్7-13 స్కోర్ తో
సెమీ ఫైనల్ లో విజయం సాధించిదని తెలిపారు.

## ఎన్టీఆర్ 30వ వర్ధంతి పురస్కరించుకొని పేదలకు బియ్యం పంపిణీ

- ఘన నివాళులు అర్పించిన పార్టీ శ్రేణులు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు





**గాజువాక పెన్ పవర్, జనవరి18** జీ.వీ.ఎం.సీ 76 వ వార్డు లో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కు అండగ నిలిచిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు. తెలుగు ప్రజల గళాన్ని డిల్లీ వరకు తీసుకు వెళ్ళి ప్రజల హక్కుల కోసం పోరాడి తెలుగు దేశం పార్టీ నీ స్థాపించి అందరి నోట అన్న అని పలుకు వినపడే స్తాయికి చేసుకున్నారన్నారు. ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని నేడు మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నారని అని అన్నారు. ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం వృద్ధులకు బియ్యం పంపిణీ కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమంలో వార్డు అధ్యక్షుడు జిత్తుక అప్పల రాజు, సెక్రటరీ కూన వెంకట రావు, శివ, రాజ, రమేష్, రాము నాయుడు, నారాయణ, తిరుపతి రావు, బొడ్డు సత్యారావు, సత్య నారాయణ, పిల్లి అప్పారావు, చంద్రమ్మ, కుమార్, శ్రీధర్, వరలక్ష్మి, కన్నారావు, రాము మహిళలు, యువకులు, కార్య కర్తలు అభిమానులు తది తరులు పాల్గొన్నారు.

## కల్తీ జీలుకళ్ళు సేవించిన గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలి.

- రాష్ట్ర అధ్యక్షులుట్రైబల్ రైట్స్ ఫోరం (టి,ఆర్,ఎఫ్), రొబ్బ లోవరాజు.




**గుమ్మలక్ష్మీపురం జనవరి.18 పెన్ పవర్.** మండలంలో వనకబడి గ్రామానికి చెందిన గిరిజనులు జీలుగ కళ్ళు తాగి అస్వస్థకు గురయ్యారు,వారికి మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులకు రాష్ట్ర ట్రైబల్ రైట్స్ ఫారం అధ్యక్షులు రొబ్బ లోవరాజు సూచించారు. ఈ మేరకు రొబ్బ లోవరాజు మాట్లాడుతూ. అమాయకులైన గిరిజనులకు ఇటువంటి పరిస్థితులు రావడానికి అధికారుల నిర్లక్ష్యం కూడా ఉందని ఎందుకంటే గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి కలుషితమైన కళ్ళుని తాగకుండా ఉండడం కోసం సరైనటువంటి అవగాహన కార్యక్రమం నిర్వహించకపోవడమన్ని ముఖ్యంగా ఇటువంటి సందర్భాల్లో కేవలం గిరిజన ప్రాంతాల్లోని మాత్రమే జరగడం మా యొక్క దురదృష్టకరమన్నారు. కావున వెంటనే ఈ యొక్క జిలుగ కళ్ళు తాగి అస్వస్థకు గురైన ప్రతి ఒక్క గిరిజనులకి ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించి వాళ్లు కోలుకున్నంత వరకు కూడా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు.

# మన ఇంటి పంట తోనే మనకు ఆరోగ్యం.





- ప్రతి ఒక్కరూ ఒక గంట తోట పని చేయాలి
- ఒక గంట పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి
- పర్యావరణ హితంగా జీవించాలి
- జేవీ రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం

**విశాఖ పెన్ పవర్ జనవరి 18:** మన ఇంటి పంట తోనే మనకు ఆరోగ్యం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపు ఇచ్చారు. ఆదివారం ఉదయం భీమునిపట్నం లోని ఎస్ ఒ ఎస్ బాలల గ్రామం లో దేశీయ కూరగాయల మొక్కలు నాటిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఒక గంట తోట పని చేయాలని, ఆరోగ్యకరమైన ఆహారం భుజించాలి అని కోరారు. అలాగే ఒక గంట పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ప్రకృతి ఆధారంగా పంటలు పండించుకోడానికి తమ సంస్థ ఉచితంగా దేశీయ విత్తనాలు, నారు మొక్కలు, పండ్ల జాతి మొక్కలు అందజేస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఒ ఎస్ బాలల గ్రామం అసిస్టెంట్ డైరెక్టర్ సి మణికందన్, సిబ్బంది కె కాత్యాయని, కె రాము నాయుడు, ఏక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రోజెక్ట్స్ సంస్థ అనకాపల్లి హెచ్ ఆర్ డి, ఐ. కృష్ణ కుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు.

# పుట్ట గొడుగుల్లా పుట్టుకోస్తున్న బినామి రీషార్ట్స్







**అనంతగిరి, అరకులోయ పెన్ పవర్ జనవరి 18.** పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బినామీ రిసార్ట్స్ అమాయక గిరిజనుల జీవితాలతో ఆడుకుంటున్న బినామీ దారులు వీరి పేరున రిసార్ట్స్, పెద్ద పెద్ద భవనాలు నిర్మాణాలు చేపట్టి, ప్రభుత్వం నుంచి వీరుకందే లబ్ధి ఫలాలను దూరం చేస్తున్నారు. ఇది అమాయక గిరిజనులకు తెలియక బినామీ దారుల మాయలో పడి వీరి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గొంది వలస గ్రామ సమీపంలో కొండపల్లి అనే రిసార్ట్స్ ఒక గిరిజనేత్రుడు గిరిజనుడిని అడ్డుపెట్టుకొని నడుపుతున్నాడు. దీనికి ఎటువంటి పంచాయతీ అనుమతులు గాని రెవెన్యూ అనుమతులు గాని లేకుండా లేవు, గతంలో ఒక బినామి దారుడు నిర్మాణాలు చేపట్టి అతను ఆరోగ్యం బాగోలేక ఆస్పత్రి పాలైన తర్వాత తక్కువ ధరలోవారి బంధువులు ఓ గిరిజనేత్రుడకి విక్రయాలు జరిపారు. కొనుగోలు చేసుకున్న తర్వాత ఆ రిషార్ట్ కి కొండపల్లి అని నామకరణం చేసి ప్రస్తుతం వ్యాపారం సాగిస్తున్నాడు. చినలబు డు పంచాయతీ కార్యదర్శి,మండల తాహాశీల్దార్ వివరాలు అడిగితే మానుంచి ఎటువంటి అనుమతులు పొందలేదని వీరు సమాధానం ఇచ్చారు. దీనిపై పాడేరు జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్ డి ఓ పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి కొండపల్లి రిషార్ట్ పై చర్యలు తీసుకోవాలి అంటూ చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు కోరుతున్నారు. ఇటువంటి లాడ్జిలు గ్రామాలు మధ్య ఉండడంతో చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామాల్లో గిరిజనులు మా సొంత గ్రామాల్లో స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని, చుట్టు పక్కల గ్రామ గిరిజనులు తెలుపుతున్నారు. తక్షణమే ఎటువంటి అనుమతులు లేకుండా బినామీ పేరుతో నడుపుతున్న కొండపల్లి రిషార్ట్స్ పై అధికారులు పూర్తి స్థాయిలు రిషార్ట్ పత్రాలు పరిశీలించి, ఈ రిషార్ట్ ను ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని, పంచాయ తీ అధికారులు,మండల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకుంటే స్పందన లో కలెక్టర్ దృష్టిలో పెట్టడం జరుగుతుందని చుట్టుపక్కల గ్రామ గిరిజనులు తెలుపు తున్నారు. చినలబడు పంచాయతీ కార్యదర్శి మహేష్ అందించిన వివరాలు గతంలో నేను రాకముందు ముందస్తు పంచాయతీ అధికారులు అనుమతులు ఇచ్చరా, లేదా అన్నది నాకైతే తెలియదు, నేనైతే కొండపల్లి రిసార్ట్స్ కి పంచాయతీ తరపునుంచిఅనుమతులు ఇవ్వలేదు. కొండపల్లి రిషార్ట్ కి ఎటువంటి అనుమతులు ఉన్నా తీసుకొచ్చి చూపించాలని తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# జీవీఎంసీ 89వ వార్డు పరిధిలో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు




**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 18 :** నగరంలోని 89వ వార్డు పరిధి కొత్తపాలెంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు దాడి వెంకట రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానాయకుడని, పేదల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. రాజకీయాల్లో విలువలు, సిద్ధాంతాలకు ప్రతీకగా ఎన్టీఆర్ నిలిచారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బి. విజయ్ కుమార్‌తో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్.శ్రీనివాసరావు, ఎం. రామారావు, దాడి సుందర్రావు, ఆళ్ల ఆదినారాయణ, బత్తుల శ్రీను, సూరిశెట్టి శైలజ, పి. భాను, దాడి అప్పారావు, బాబ్జీరావు తదితర నాయకులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## 50 మందికి వస్త్రదానం చేసిన ఉపాధ్యాయుడు పాడి కృష్ణా

క్రీడా, సాంస్కృతిక పోటీలు





**చింతపల్లి,పెన్ పవర్,జనవరి18:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం ఎర్రబొమ్మలు పంచాయితీ పరిధిలోని ఎర్నాపల్లి గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఉపాధ్యాయులు పాడి కృష్ణారావు ఉదారతను చాటుకున్నారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన సుమారు 50 మందికి ఆయన కొత్త వస్త్రాలను పంపిణీ చేసి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకుల కోసం వాలీబాల్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే యువతుల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సెగ్గే సోమరాజు, గ్రామ పెద్దలు పంద్ర మల్లేశ్వరరావు, పాడి బాలయ్య, పాడి చంద్రయ్య, చెర్రికి వెంకటేశ్వర్లు, పాడి ఎర్రయ్య తదితరులు పాల్గొని పాడి కృష్ణారావును అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరో ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.

## తేజోమూర్తి కి ఘన నివాళ్లులు

- పేదప్రజల ప్రజా నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ : ఎమ్మెల్యే వెలగపూడి



**విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 18:** తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగరాజు (ఓం సాయిరాం కేటరింగ్ అధినేత)ఆధ్వర్యంలో 11 వ వార్డులో నటసార్వభౌమ విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు,రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఓమ్మి సన్యాసిరావు. వార్డు అధ్యక్షుడు మగడ రాజారావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు,కాకి గంగ రాజు తన సొంత నిధులతో 300 మంది పేద మహిళలకు ముఖ్య అతిథులు చేతులు మీదుగాచీరలు పంపిణీ చేశారు,అనంతరం వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణంరాజు,మూదిఅప్పారావు,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## నాతవరం లో ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి......

- తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్....
- తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ.....





**నాతవరం పెన్ పవర్ (జనవరి 18):** తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావుని తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన నాతవరం మెయిన్ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి మండల టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు.సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో ముందుకు సాగిన ఏకైక నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆయన కొనియాడారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచపు నలదిశల చాటి చెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,మాజీ ఎంపీపీ లు పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్, రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంగ్రు మరిడియ్య,నాతవరం పిఏసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం,గన్నవరం పీఏసీఎస్ అధ్యక్షులు సింగంపల్లి సన్యాసి దేవుడు,గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు,మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు ఇటంశెట్టి సీతారాం, మండల తెలుగు రైతు అధ్యక్షులు జీవి రెడ్డి రాజబాబు, తాండవ డిస్ట్రిబ్యూటర్ కమిటీ సభ్యులు పారుపల్లి దాసు, మండల ఐటీడీపీ కన్వీనర్ శెట్టి గోపి,మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు,టిడిపిమాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు శెట్టి నాయుడు,శెట్టి నానాజీ, మాజీ మండల యూత్ అధ్యక్షులు శెట్టి లోవ గ్రామ టిడిపి యువ నాయకులు పినిరెడ్డి పండు, చింతకాయల శ్రీనివాసరావు,గొల్లు లోవరాజు స్కూల్ చైర్మన్ లు చిటికెల శ్రీను,పోలవరపు నాగు తదితరులు పాల్గొన్నారు.

## 86వ వార్డులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

- క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేత
- పేదలకు వస్త్రాలు పంపిణీ




**కూర్మన్నపాలెం: పెన్ పవర్, జనవరి 18**
పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని జీవీఎంసీ 86 వ వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు అన్నారు.దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా కూర్మన్నపాలెం కూడలిలో పేదలకు వస్త్రాలు పంపిణీతో పాటు వివిధ ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నానని తెలిపారు.పేదల కష్టాలను తెలుసుకొని నాడు 2 రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని తెచ్చారని,నిలువ నీడ లేని పేదలకు గూడు కల్పించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఆ మహనీయుని బాటలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నడుస్తూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.వార్డు అభివృద్ధికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అందిస్తున్న ప్రోత్సాహం వెలకట్టలేనిదని అన్నారు..ఈ కార్యక్రమంలో కర్రి ఈశ్వరరావు,నాయుడు మహిళలు, యువత టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం




- బి వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం
- జన్మదినం సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

**విశాఖ పెన్ పవర్ జనవరి 18**
ప్రకృతిలో భూమి, గాలి, నీరు, ఆకాశం, నిప్పు అనే పంచ భూతాల మాదిరిగానే సామాన్య ప్రజలకు కూడు, గూడు, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవసరం ఉందని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. సాధారణ ప్రజలు ఎవరైనా ఈ ఐదు అంశాలనే కోరుకుంటారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. దురదృష్టవసాత్తు ప్రభుత్వాలు కూడా సామాన్య ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో విఫలం అవుతున్నాయని విమర్శించారు. ఆదివారం ఆయన జన్మదిన సందర్భంగా.. బీచ్ రోడ్ లోని అంబికా సీ గ్రీన్ హోటల్లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మౌలిక వసతులను తీర్చే క్రమంలోనే తను తన తండ్రి పేరుతో బి.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపిస్తున్నట్టు ప్రకటించారు. తాను రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ ప్రజలకు మాత్రం ఎప్పటికీ దగ్గరగానే ఉంటానని తెలిపారు. తన ట్రస్టు ద్వారా ప్రజలకు చేరువ అవుతానని పేర్కొన్నారు.

భీమిలి శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మరియు ఉత్తర శాసనసభ్యులు మరియు బిజెపి శాసనసభ నేత పి విష్ణుకుమార్ రాజు జన్మదిన శుభాకాంక్షలు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కందుల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు, జనసేన నాయకుడు కందుల నాగరాజు, పల్లా కార్తీక్, వి.వంశీ, కోడె బాబురావు, బొగ్గు శీను, సన్ మూర్తి, అంజన్ కుమార్, కృష్ణ సందీప్, మల్ల అప్పలరాజు, వి. జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

**పార్టీలో బ్రోకర్లను గుర్తించాలి**

దివంగత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా రామకృష్ణ బీచ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి బి.వి. రామ్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు అన్న నందమూరి తారక రామారావు మహోన్నత ఆశయాలతో తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పార్టీ ముందుకు సాగుతోందని.. అయితే పార్టీలోనే ఉన్న కొందరు బ్రోకర్లను చంద్రబాబు నాయుడు గుర్తించాలన్నారు. ఇదిలా ఉండగా.. చంద్రబాబు జైలులో ఉన్న సమయంలో పోరాటాలు చేసిన వారికి కనీసం గుర్తింపు లేకుండా పోయిందని బి.వి.రామ్ ఆవేదన వ్యక్తం చేశారు.

**పోరాట యోధుడు బి.వి.రామ్**
**డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు**

తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పోరాట యోధుడని ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ప్రశంసించారు. జన్మదినం సందర్భంగా డిప్యూటీ స్పీకర్ ను బి.వి.రామ్ కలుసుకున్నారు. రామ్ కు మిఠాయి తినిపించిన అనంతరం రఘురామ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సమస్య ఎక్కడ ఉన్నా రామ్ పోరాటం చేస్తూనే ఉంటారన్నారు. అవసరం అయితే దేశ రాజధాని ఢిల్లీ కి వెళ్లి ప్రధాన మంత్రి, రాష్ట్రపతి కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్నారని పేర్కొన్నారు. సమైఖ్య ఆంధ్ర ఉద్యమంలోనూ, గత ప్రభుత్వం అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని తెలిపారు. ఏమైనాప్పటికీ బి.వి.రామ్ ఎప్పుడూ ప్రజల పక్షాన పోరాటం చేస్తుంటారని ప్రస్తావించారు.

# తిరుగు ప్రయాణానికి 150 బస్సులు రెడీ

**ఏపీఎస్ఆర్టీసీరీజినల్ మేనేజర్ బి.అప్పలనాయుడు**



**విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 18:**సంక్రాంతి సందర్భంగా ప్రయాణికుల స్వగ్రామాల నుండి తిరుగు ప్రయాణం చేసే వారికి వారి యొక్క గమ్యస్థానాలకు చేరవేసేందుకు హైదరాబాద్, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ,అమలాపురం మొదలగు ప్రాంతాలకు రద్దీ తగ్గట్టుగా సుమారు 100 బస్సుల వరకు రిటర్న్ ట్రాఫిక్ క్లియర్ చేయుటకు స్పెషల్ బస్సులు తిరిగాయని, ఆదివారం ఉదయం నుండి కూడా తిరుగు ప్రయాణంలో 150 బస్సులు పైగా తిప్పుతున్నామని,రద్దీన్బట్టి స్పెషల్ బస్సులు,వారి యొక్క రూట్ లకు ఏర్పాటు చేస్తున్నామని విశాఖపట్నం ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ నాయుడు తెలిపారు.స్పెషల్ బస్సులను అధికారులు సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షించారు.దూర ప్రాంతాల ప్రయాణికులు రద్దీ పెరిగిందని దాన్ని తగ్గట్టుగా బస్సులు ఏర్పాటు చేశామని ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన తెలియజేసారు.ఆదివారం విశాఖ బస్సుల్లో వచ్చి దూర ప్రాంతాలకు బస్సుల్లో గాని, ట్రైన్ లో గాని,విమానాల్లో గాని వెళుతున్నారు.బస్సుల్లో ఉత్తరాంధ్ర శ్రీకాకుళం,పలాస, టెక్కలి పార్వతిపురం,రాజాశీ, పాలకొండ,సాలూరుమొదలగు ప్రాంతాలకు ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని ఆదివారం సుమారు హైదరాబాద్ 8బస్సులు విజయవాడ 40 బస్సులు రాజమండ్రి 40, కాకినాడకు 20బస్సులు, ఉత్తరాంధ్ర నుండి విశాఖపట్నం కు 150 బస్సులు నడపడం మైనాదని, 24 గంటలు ద్వారకాబస్టేషన్లో అధికారులు,సూపర్వైజర్లు, కంట్రోలర్, స్టేషన్ మేనేజర్స్ వివిధ డిపాల నుండి పర్యవేక్షిస్తున్నారు.డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పద్మావతి.అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్,ద్వారకా బస్ స్టేషన్ గంగాధర,కె.సుధాకర్ వాల్టేర్ డిపో మేనేజర్,చీఫ్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, రాజు.ప్రయాణికుల రద్దీని ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నారు.ఇప్పటివరకు విశాఖ జిల్లా సుమారు కోటి 20 లక్షల రూపాయలు ఆదాయాన్ని సమకూర్చడం జరిగిందన్నారు.వచ్చేవారం వరకు ప్రయాణికుల రద్దీన్బట్టి విశాఖపట్నం నుండి దూర ప్రాంతాలకు స్పెషల్ బస్సులు నడపబడతాయని ఆయన తెలియజేశారు.

## ఎన్టీఆర్ 30వ జయంతి సందర్భంగా పాడేరు లో ఘనంగా నివాళులు, జిల్లా హాస్పిటల్‌లో రోగులకు పాలు, రొట్టెల పంపిణీ చేసిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి



**పాడేరు, పెన్ పవర్, జనవరి 18:**ఎన్టీఆర్ 30వ జయంతిని పురస్కరించుకుని అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు కేంద్రంలో ఘన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాడేరు లోని ఎన్టీఆర్ విగ్రహానికి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ప్రజాసేవ, పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేతగా ఎన్టీఆర్‌ను కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ బాధ్యత అని ఈ సందర్భంగా తెలిపారు.

అనంతరం పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన వారు అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. రోగులకు పాలు, రొట్టెలను పంపిణీ చేసి మానవతా భావాన్ని చాటారు. ప్రతి రోగి ఆరోగ్య పరిస్థితిని వ్యక్తిగతంగా అడిగి తెలుసుకుని, అవసరమైన వైద్య సదుపాయాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. అలాగే ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందితో మాట్లాడి రోగులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, దారెలా సర్పంచ్ పాండురంగస్వామి, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, టీడీపీ సీనియర్ నాయకులు భవాని రాము, గోవింద్ మాస్టర్, చిట్టీ బాబు, మల్లేష్,మురళి, బుక్క జగదీశ్ , మహిళా నాయకులు బొర్రా విజయరాణి, సుబ్బలక్ష్మి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు నిర్వహణ

పేదలకు పండ్లు, రొట్టెలు, దుప్పట్ల పంపిణీ



**బిమిలి, పెన్ పవర్, జనవరి 18 :**తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యుగపురుషుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను మధురవాడ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనం గా నిర్వహించారు. పరదేశిపాలెం కూడలి, వైఎ స్సార్ కాలనీలలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ నిలు వెత్తు విగ్రహాలకు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమల త, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు గజమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారాన్ని చేజిక్కించుకుని, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించాలనే సంకల్పంతో ఆయ న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ స్ఫూర్తి దాయకమని తెలిపారు. రాజకీయాల్లో యువత కు, మహిళలకు సముచిత గౌరవం కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు.ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నా రా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగి స్తోందని పేర్కొన్నారు.వర్ధంతి సందర్భంగా నిరు పేదలకు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వాంద్రాశి అప్పలరాజు, నాగోతి సత్యనారాయ ణ, బోయి వెంకటరమణ, నమ్మి శ్రీను, నగరాల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి అనిత, బోయి రమాదేవి, ఈగల రవికుమార్, యువత అధ్యక్షులు కొండపురాజు, మద్దుల వీరభద్రరా వు, వియ్యపు నాయుడు, టీడీపీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోర అప్పలసూరిబాబు రెడ్డి, ముచ్చి రామనాయుడు, కొత్తల శ్రీనివాస రావు, జోగేశ్వరపాత్రో, చలుమూరు శ్రీనివాసరా వు (గడ్డి శ్రీను), ఈశ్వరరెడ్డి, నాగోతి అప్పలరా జు, అచ్యుతరావు, శ్రావణ్, ఇమంది రాజు, నూకరాజు, కంబపు కామరాజు, రాంబాబు, గీతవాసు, సోదిపిల్లి నారాయణరావు, కురు మోజు శ్రీను, గురయ్యారెడ్డి, మురుపిల్లి చిన్నా రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలు చిరస్మరణీయం కార్పొరేటర్ గల్లా చిన్న

**ములగాడ, పెన్ పవర్, జనవరి 18 :**పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 63వ వార్డు పరిధిలోని చింతల్ లోవా గ్రామంలో ఆదివారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తా రక రామారావు 30 వ వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాని కి కార్పొరేటర్ గల్లా చిన్న పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కార్పొ రేటర్ గల్లా చిన్న మాట్లాడుతూ, పేదల సంక్షేమ మే లక్ష్యంగా ఉన్నత ఆశయాలతో చిత్రసీమను వీడి ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన మహనీ యుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. నూతన పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకున్న ఏకైక నాయకుడు ఆయన మాత్రమేనని గుర్తు చేశారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొం దించిన అపూర్వ నాయకుడిగా ఎన్టీఆర్ చరిత్ర లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ క్యాడర్ నాయ కులు “అమర్ రహే నందమూరి తారక రామారా వు” అంటూ నినాదాలు చేస్తూ జోహార్లు అర్పిం చారు.

ఈ నివాళుల కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు జెర్రిపోతుల నర్సింగరావు, సెక్రటరీ గుడాల కృ ష్ణ, సీనియర్ నాయకులు పుక్కాల కృష్ణ, యా దవ రావు, బాబురావు, యూత్ నాయకు డు పోలాయి రాజు, స్థానిక మహిళలు, క్యాడర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిరస్మరణీయుడు నందమూరి తారక రామారావు

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి యువ నేత. కొట్టగుల్లి .సుబ్బారావు**

**పాడేరు, పెన్ పవర్, జనవరి 18:** తెలుగు ప్రజల ముద్దు బిడ్డ అన్న ఎన్టీఆర్ 30 వ వర్ధంతి పురస్కరించి పాడేరు మేజర్ పంచాయతీ ప్రధాన కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి యువ నేత కొట్టగుల్లి. సుబ్బారావు ఆధ్వర్యంలో నిలువెత్తు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ పెద్దలు మాజీ మంత్రి మణి కుమారి , టూరిజం డైరెక్టర్ కిలో రమేష్ నాయుడు, మాజీ జెడ్పి చైర్మన్ వంజంగి కాంతమ్మ , పాడేరు సర్పంచ్ కొట్టగులు ఉషారాణి పెద్దలు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన నేత అన్న ఎన్టీఆర్ అని యువకుల సైతం ప్రజలందరి గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకొని గిరిజనులకు 8వ తరగతి 9వ తరగతి 10 తరగతి చదువుకున్నటువంటి గిరిజన యువత యువకులకు ఉద్యోగ అవకాశాలు చిరస్మరణీయంగా ఇచ్చిన నాయకుడు నందమూరి తారకరామారావు ముఖ్యంగా తెలుగు దేశం పార్టీ స్థాపించిన అనంతరం 9 నెలల వ్యవధిలోనే విజయకేతనం ఎదిరించి తెలుగు జాతి ఖ్యాతి ప్రపంచం మొత్తం తెలిసేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అంతేకాకుండా సినీ రంగంలో కళాకారుడిగా నవరస నటన సార్వభౌముడిగా రికార్డు సృష్టించిన ఏకైక నటుడు మన అన్న ఎన్టీఆర్ అని భావోద్వేగంతో తెలిపారు. నేడు అన్న ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించి నిరుపేదలకు ఉచిత వస్త్ర దానం తో పాటు పలు సేవా కార్యక్రమాలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి యువ నేత కొట్టగుల్లి. సుబ్బారావు చేపట్టారు ఆయనతోపాటు మొట్టమొదటిగా ఆడ కూతుర్లు కొట్టగుల్లి యుతికా చేతన, కే గీతిక ఆనంది పాల్గొన్నారు.



## నల్లూరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు





**కూర్మన్నపాలెం: పెన్ పవర్,జనవరి 18** తెదేపా వ్యవస్థాపకుడు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ 86 వ వార్డు అధ్యక్షుడు నల్లూరి సూర్య నారాయణ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెంలో ఘనంగా నివాళులు అర్పించారు .మహానేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో నల్లూరి సూర్యనారాయణ మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.ఆ మహనీయుని ఆశయ సాధనకు నిరంతరం పాటుపడతామని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనా విధానాలు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాయని తెలిపారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో పనిచేస్తూ అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళతామని చెప్పారు.వార్డు క్లస్టర్ ఇంచార్జి వేగుంట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వార్డు జనసేన అధ్యక్షుడు కాదా శ్రీనివాస్, మండల బీజేపీ అధ్యక్షుడు అశోక్,నాయకులు రాయుడు నాగేశ్వరరావు,కాసాపు వెంకటేష్,బొడ్డేపల్లి అప్పారావు,బాలక్రిష్ణ,తెలుగు యువత అధ్యక్షుడు ఎం.గణపతి, వంగల నాగరాజు,రుక్మిణి,కోటపాటి సుబ్బయ్య,బొబ్బిలి శ్రీనివాస్,బుజ్జమ్మ,ఆరిపాక లక్ష్మణ్,రమణ,గోవింద్ ప్రధాన్, కండేపల్లి నూక అప్పారావు, ములికి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలు,ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

## బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత

✷ ఎన్టీఆర్‌కు ఆంధ్ర యూనివర్సిటీలో నివాళులు



**ఏ. యు. పెన్ పవర్,జనవరి 18** :తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మా జీ రాష్ట్ర ముఖ్యమంత్రి, చలనచిత్ర రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందిన బడు గు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ అన్న డాక్టర్ నందమూరి తారకరామారావు వ ర్ధంతి సందర్భంగా శనివారం ఆంధ్ర యూనివ ర్సిటీలో ఘనంగా నివాళులు అర్పించారు.

ఆంధ్ర యూనివర్సిటీ పరిపాలన భవనం ప్రధాన ద్వారం వద్ద ఆంధ్ర యూనివర్సిటీ తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఉద్యోగుల ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో అన్న చిత్రప టానికి పూలమాలలు వేసి ఘన నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా పలు సేవా, సామాజిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఒమ్మి నూకరాజు పాల్గొని మాట్లాడుతూ, బడు గు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానేత అన్నగారి సేవలు చిరస్మ రణీయమని అన్నారు. సభ్యులు డొక్కర శ్రీనివా స్, ఆవాల రమేష్, తిత్తి సాయి బలరాం, పల్లా పైడిరాజు, ఒమ్మి వెంకటకృష్ణ, గుంటుబోయిన మూర్తి యాదవ్, ఎస్. రామారావు, పైసాక కు మా ర్ తదితరులు పాల్గొని అన్న ఆశయాలను స్మరించుకున్నారు.

అన్న బాటలో ప్రజాసేవ కొనసాగించాలని, ఆయన చూపిన మార్గాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## 87వ వార్డ్ లో ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకొని ఘన నివాళి అర్పించిన టిడిపి శ్రేణులు





**కూర్మన్నపాలెం పెన్ పవర్ , జనవరి 18** జీవీఎంసీ 87వ వార్డు పరిధి వడ్లపూడి ఎన్టీఆర్ పార్కులో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పార్టీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొన్నారు. అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో రోగులకు రొట్టులు, పండ్లు పంపిణి చేయడం జరిగింది. వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ పార్క్ ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలు,పురుషులకు క్రికెట్ మరియు షటిల్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన వారిలో మహిళలకు చీరలు, పురుషులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అన్న ఎన్టీఆర్ అని పేదలకు కిలో బియ్యం రెండు రూపాయలకు అందించిన ఘనత అన్న ఎన్టీఆర్ కే సాధ్యమని పార్టీ స్థాపించి తొమ్మిది నెలలో అధికారం సాధించి చెరిత్రలోకి ఎక్కారాని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, బెల్లంకొండ రాజన్ రాజ్, కర్రీ కన్నారావు, డివి అప్పారావు, ప్రగడ దానయ్య,కె. శ్రీనివాస్ నాయుడు, పీవీ రమణమూర్తి, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ ,శిరసపల్లి బాబురావు, బొడ్డా ప్రకాష్, ద్రోణాద్రి అప్పలనాయుడు, బొడ్డేటి సత్తిబాబు,కణితి ఈశ్వకరరావు,వై. భాస్కరావు, దుగ్గపు రాజేంద్ర ప్రసాద్, కడుపుట్ల శ్రీను,నాగేశ్వరరావు, సిరసపల్లి అప్పలరాజు, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి,ఆదినారాయణ, ఏటీఎన్ మూర్తి, సూరిబాబు ఆటో,బొండా శ్రీను, సంద్రన్ రాజేష్ ,క్రీడాకారులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గాజువాకలో టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్బంగా రక్తదాన శిబిరం విజయవంతం



**గాజువాక పెన్ పవర్, జనవరి 18** పారిశ్రామిక ప్రాంతం పాత గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి వార్డు నుంచి పార్టీ అభిమానులు,యువత స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేసారని తెలిపారు. నందమూరి తారక రామారావు ఆశయా సాధనలకు ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త కృషి చేయాలని సూచించారు .కార్యక్రమంలో కార్పొరేటర్లు రౌతు శ్రీను, రాజాన రామారావు, మొల్లి ముత్యాల నాయుడు, సింగూరి అనంత్, నల్లూరి సూర్యనారాయణ, గోమాడ వాసు, కోవిరి హరికృష్ణ, వియ్యపు కొండబాబు, కొల్లి నాగేశ్వరావు. 78వ వార్డ్ ఇన్చార్జ్ అడుసుమిల్లి దీప్తి,75వ అధ్యక్షుడు నమ్మి అప్పారావు, 74వార్డు ఇన్చార్జ్ పల్లా రమణ ,గాజువాక తెలుగు యువత అధ్యక్షుడు మానాపురం గణపతి,బీసీ విభాగం అధ్యక్షుడు తమిరె శివప్రసాద్, టిఎన్టిసి అధ్యక్షుడు అంజిబాబు, స్టీల్ టి ఎన్ టి సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి ,పార్లమెంటరీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉషారాణి, వాణిజ్య విభాగపు కార్యదర్శిఎం శ్వేత, బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి డీవీ సత్యారావు, గాజువాక మహిళా అధ్యక్షురాలు కే భవాని. లక్కోజ్ దేవి ,మధులత, కాకి స్వరూప రాణి సత్యవతి. ఉమా, మంగ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార కమిషనర్‌గా పి.ఎస్. నాయుడు నియామకం

సామాన్య వ్యవసాయ కుటుంబం నుంచి రాష్ట్ర స్థాయి బాధ్యతల వరకూ స్ఫూర్తిదాయక ప్రయాణం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 18** :సమాచార హక్కు చట్టం 2005 కింద ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్‌గా విశాఖపట్నం జిల్లా ప్రముఖ న్యాయవాది పరవాడ సింహాచ లం నాయుడు పి.ఎస్. నాయుడు ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సాధార ణ పరిపాలన శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, బాధ్య తలు స్వీకరించిన తేదీ నుంచి మూడేళ్ల పాటు లేదా 65 ఏళ్ల వయస్సు పూర్తి అయ్యే వరకు (ఏది ముందుగా జరిగితే అది) పి.ఎస్. నాయు డు రాష్ట్ర సమాచార కమిషనర్‌గా కొనసాగను న్నారు. ఈ పదవికి వర్తించే వేతనాలు, అలవె న్సులు, సేవా నిబంధనలు సమాచార హక్కు చట్టం2005 ప్రకారం అమలులో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నియామకానికి సంబంధించి త్వరలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆయ నతో ప్రమాణస్వీకారం చేయించనున్నారు.

సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన పి.ఎస్. నాయుడు కష్టపడి చదువుకుని న్యా యరంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి పట్టుదల, క్రమశిక్షణ, సేవాభావంతో అంచె లంచెలుగా ఎదిగి ఈ అత్యున్నత బాధ్యతను చేపట్టడం స్ఫూర్తిదాయకమని న్యాయవర్గాలు ప్రశంసిస్తున్నాయి.గతంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం బోర్డు డైరెక్టర్‌గా, విశాఖపట్నం ప్రధాన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించిన పి.ఎస్. నాయుడు ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారు. న్యాయపరమైన నైపు ణ్యం, ప్రజల సమస్యల పట్ల స్పందించే మన స్తత్వం, నిష్పక్షపాత దృక్పథం ఆయనను ఈ స్థాయికి చేర్చిన ప్రధాన కారణాలుగా పేర్కొనబ డుతున్నాయి.కుటుంబ పరంగా కూడా సమాజ సేవకు అంకితమైన నేపథ్యం ఆయనకు ఉంది. ఆయన కుమారుడు హైకోర్టు అడ్వకేట్‌గా న్యా యరంగంలో సేవలందిస్తుండగా, కుమార్తె వైద్యు రాలిగా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో తన వంతు బాధ్యత నిర్వర్తిస్తున్నారు. ఆయన సతీమణి వ్యవసాయ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తూ రైతు ల సంక్షేమానికి కృషి చేస్తున్నారు.రాష్ట్ర సమా చార కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.ఎస్. నాయుడు, సమాచార హక్కు చట్టం అమలులో మరింత పారదర్శకత, న్యాయం, ప్రజల హక్కు ల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తారనే విశ్వాసం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో, ఆ యన తన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి అధికా రికంగా రాజీనామా చేసినట్లు వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉమ్మడి విశాఖపట్నం ప్రజాప్రతినిధులు, విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.కే. శ్రీనివా స్, బార్ కౌన్సిల్ సభ్యులు ఎస్. కృష్ణమోహన్, పి. నర్సింగరావు, కేజేఆర్ మురళి, బైపా అరుణ్ కుమార్, ఏజీపీ కన్నూరు అప్పలనాయుడు, పైన సన్న బాబు తదితరులు పి.ఎస్. నాయు డుకు హృదయపూర్వక అభినందనలు తెలి యజేస్తూ, ఆయన సేవలు రాష్ట్ర ప్రజలకు మరింత మేలు చేకూర్చాలని ఆకాంక్షించారు.

## రూపురేఖలు మారుతున్న 48వ వార్డు

✷ గంకల పర్యటనతో ఎల్ బి నగర్,ఏ ఎస్ ఆర్ నగర్ ప్రధాన గెడ్డకు మహర్దశ



**విశాఖ పెన్ పవర్ జనవరి 18 :** కార్యక్రమం ద్వారా గత 5 సంవత్సరాలుగా 48వ వార్డ్ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ వార్డులో ప్రతి రోజు పర్యటన చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం చూపుతున్నారు.గడిచిన 5 సంవత్సరాలలో జీవీఎంసీ పరిధిలో అభివృద్ధి చెందిన వార్డులలో 48వ వార్డు ఒకటి అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.48వ వార్డు అంతా కూడా కొండవాలు ప్రాంతం అవడంతో కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు యాదవ్ ప్రతిరోజు వివిధ విభాగాల అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించడం జరుగుతుంది. కొండ ప్రాంతంలో కాంట్రాక్టర్లు ముందుకు రాకపోయినప్పటికీ వారి వద్దకు వెళ్లి నేరుగా నేనున్నానంటూ ప్రజల సమస్యలను పరిష్కారం చూపేందుకు గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం నిర్వహించామని ఆ కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం చూపాలని కాంట్రాక్టర్లకు కొండ ప్రాంతంలో పెట్టుకుంటే సమస్య ఏర్పడిన అండగా ఉంటానని హామీ ఇచ్చి దగ్గరుండి పనులను నిర్వహించడంలో గంకల కవిత అప్పారావు యాదవ్ ప్రజల మనసును గెలుచుకున్నారు.వార్డులో అంతా కూడా కొండ ప్రాంతం కావడంతో ఎగువ ప్రాంతం నుంచి చెత్త చెదారం ఎక్కువగా వస్తూ ప్రధాన గెడ్డలు ఎప్పటికప్పుడు నిండిపోయి దుర్వాసన, కీటకాలు పెరిగిపోయి సీజనల్ వ్యాధులు ప్రబలడం జరిగేది. వర్షాకాలం సమయంలో గెడ్డ పొంగిపోయి ఇండ్లలోకి మురుగునీరు రావడం,గెడ్డ ఆనుకొని ఉన్న పలు ఇల్లు గోడలు కూలిపోవడం జరిగింది. వీటన్నింటినీ గుడ్ మార్నింగ్ గంకల కారకము ద్వారా గంకల కవిత అప్పారావు యాదవ్ పరిశీలించి 48వ వార్డు పరిధిలో గల ఎల్ బి నగర్,ఏ ఎస్ ఆర్ నగర్ ప్రాంతాలలో ఎంతో కాలం క్రితం నిర్మించిన ప్రధాన గెడ్డ వార్డులో పలు ప్రాంతాలను కలుపుకొని వెళ్తుందని ఇటీవల కురిసిన పలు వర్షాలకు ఈ గెడ్డ ఇరువైపులా ఉన్న గోడలు కూలీ ప్రమాదాల సంతరించుకున్నాయని,జీవీఎంసీ కౌన్సిల్ లో ఈ విషయంపై చర్చించి ఈ ప్రధాన గెడ్డ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేయడం జరిగింది.ఈ నూతన గెడ్డ నిర్మాణంతో గెడ్డ ను ఆనుకుని ఉన్న ఇండ్లకు వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని దూర దృష్టితో గంకల కవిత అప్పారావు యాదవ్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈరోజు సంక్రాంతి పండుగ నేపథ్యంలో నూతనంగా నిర్మించిన ప్రధాన గెడ్డ వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మురుగునీరు ప్రవాహం వలన ఇటువంటి ఇద్దరు పాసనా ఇబ్బందులు కలగకుండా ప్రజలు చాలా ఆనందంగా నూతన నిర్మాణం పై హర్షం వ్యక్తం చేస్తున్నారు. గడిచిన కొద్ది సంవత్సరాలుగా గెడ్డ మరమ్మతులకు గురై ఎవరూ పట్టించుకోకపోయినప్పటికీ గంకల కవిత అప్పారావు యాదవ్ ఈ విషయంపై జీవీఎంసీ కౌన్సిల్లో గలం వినిపించి వార్డుకు నూతన గెడ్డను నిర్మాణం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వార్డ్ ప్రజలు పిర్యాదు పట్ల,అభివృద్ధి కార్యక్రమాల పట్ల మహిళ కార్పొరేటర్ గా ముందుకు వచ్చి అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టి నిరంతరం శ్రమిస్తున్న వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు యాదవ్ కృషి పట్ల గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

## నందమూరి తారక రామారావు కు ఘన నివాళు లర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు





**గాజువాక పెన్ పవర్, జనవరి 18:** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో మినీ జగదాంబ, శివాలయం వెనకాల హైవేలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దశేంద్ర మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవానికి నిదర్శనంగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని, పేదవాడికి కూడు, గూడు,గుడ్డ ప్రతి ఒక్కరికి అందాలని ఆశయాలతో పార్టీని ప్రజల్లోకి నడిపించడం జరిగిందని, ఎన్టీ రామారావు గారు మరణించిన తెలుగు ప్రజల గుండెలలో స్థిరస్థాయిగా జీవిస్తూనే ఉంటారని, ఆయన యొక్క ఆశయాలు సిద్ధాంతాలను ప్రతి ఒక్క కార్యకర్త క్రమశిక్షణతో తూచా తప్పకుండా ప్రజలకు సేవలు చేయాలని తెలియజేశారు. పలు సీనియర్ నాయకులు అందరు మాట్లాడుతూ ఎన్టీ రామారావు గారు తెలుగు ప్రజలకు చేసిన సేవలు మరవలేనవని ఆయన గురించి ఎంత మాట్లాడకున్నా తరగదని అన్నారు. ఈ కార్యక్రమంలో కరణం సత్యారావు, ఇల్లపు ప్రసాద్, విందుల రాజు, గంత కోరు అప్పారావు, నెల్లి శ్రీను, బలిరెడ్డి సత్యనారాయణ, డొక్కా రమేష్, బేత హనుమంతరావు, కొర్రాయి నాగార్జున, మాడిస వెంకటరావు, ఈగల నర్సింగరావు,మొల్లికోటి, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, కొర్రాయి జగదీష్ ,గుదే శంకర్ ,గొల్లవిల్లి నూకరాజు కమాండో, కడవల రమణ, గజ్జల నూకరాజు, పొన్నగంటి వెంకటరమణ, కత్తి తిలక్, తలారి వెంకటరమణ, ఏదూరి గౌరి,దొప్ప చిన వెంకటరమణ, తలారి శ్రీను,దానబాల పైడికొండ, వంకర రాము, దుల్ల చెల్లారావు, పూడి సత్యారావు,అలమండ శ్రీను, పలక రాము, కండేపల్లి శ్రీను, ఎలమంచిలి రమణ, ఏదూరు శ్రీను,గంతకోరు సత్యవతి, గోపిశెట్టి పద్మ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**పద్మనాభం,పెన్ పవర్, జనవరి 18 :**మండలంలోని పద్మనాభం గ్రామంలో ఎన్టీఆర్ అభ్యర్థి కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు జంక్షన్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండలంలోని పలు గ్రామాల నుండి మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పి జగన్నాథం ఎంపీటీసీ లక్ష్మీ నాయుడు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కే నగేష్ కుమార్ మండల స్థాయి నాయకులు రామరా జు ఎస్ కృష్ణమూర్తి రాజు ఆర్ ఏ ఎన్ మూర్తి జి మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా నేడు పాడేరులో కో-ఆపరేటివ్ బ్యాంకుల సమీక్ష

ముఖ్య అతిథిగా డిసిసిబి చైర్మన్ కోన తాతారావు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 18:** రైతు సంక్షేమమే ధ్యేయంగా పాడేరు డివిజన్ పరిధిలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతో (పీఏసీఎస్) జిల్లా కో-ఆపరేటివ్ సహకార బ్యాంకు (డీసీసీబీ) సమీక్ష సమావేశం సోమవారం (జనవరి 19) పాడేరు కేంద్రంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ జానపద కళలు & సృజనాత్మకత అకాడమీ చైర్మన్, జనసేన పార్టీ పాడేరు ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య వెల్లడించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డీసీసీబీ చైర్మన్, జనసేన పార్టీ పీఏసీఎస్ సభ్యులు కోన తాతారావు హాజరుకానున్నారని తెలిపారు.రైతులకు అందించబోయే రుణాలు, ఎరువులు, విత్తనాలు, వివిధ వ్యవసాయ పనిముట్ల సరఫరా అంశాలపై ఈ సమీక్షలో విస్తృతంగా చర్చించనున్నట్లు చెప్పారు.డీసీసీబీ ప్రస్తుతం రూ.1000 కోట్ల డిపాజిట్లు, రూ.1600 కోట్ల రుణాలతో మొత్తం రూ.2600 కోట్ల వ్యాపారం నిర్వహిస్తున్న నేపథ్యంలో రైతులకు మరింతగా ఏ విధంగా సహకారం అందించవచ్చో, సహకార సంఘాలను రైతులు ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవాలో పీఏసీఎస్ చైర్మన్లు, అధికారులు, సభ్యులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో అవసరమైన రుణాల కోసం డిపాజిట్ల సేకరణ, వ్యవసాయంలో చేపట్టాల్సిన ఆధునిక పద్ధతులపై కూడా ఈ సమావేశంలో వివరించనున్నారని గంగులయ్య తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో డీసీసీబీలను ఓటు బ్యాంకుగా మార్చడంతో రైతులకు ఆశించిన ప్రయోజనం దక్కలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకొచ్చిన మార్పుల వల్ల ప్రజలకు కలిగే లాభాలపై కూడా చర్చించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి రుణాలు పొందడంలో ముఖ్యంగా గిరిజన ప్రాంత రైతులు వెనుకబడి ఉన్నారని, రుణాలను ఎలా వినియోగించుకోవాలన్న అంశంపై అవగాహన లేకపోవడమే ఇందుకు కారణమని చెప్పారు. భూములపై రుణాలు, వ్యవసాయేతర అవసరాలకు రూ.10 లక్షల వరకు స్వల్పకాలిక రుణాలు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నామని పేర్కొన్నారు.తమలపాకు తోటలకు ప్రస్తుతం ఎకరానికి లక్ష రూపాయల వరకు రుణం ఇస్తుండగా, దాన్ని రూ.3 లక్షల వరకు పెంచే ఆలోచన ఉందని డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు గతంలో వెల్లడించిన విషయాన్ని గంగులయ్య గుర్తు చేశారు. కాఫీ, మిరియాలు, తమలపాకు తదితర పంటలపై రుణాలు పొందే విధానంపై ఈ సమీక్ష ద్వారా స్పష్టత లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహనీయుడా,, చెరిగిపోని నీ ఘనత పేద ప్రజల గుండెలలో పదిలం

- తూర్పు నియోజకవర్గ పరిధిలో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి కార్యక్రమాలు
- అన్నదానం వస్త్ర దానం,వైద్య శిబిరాలు,రక్తదానాలతో మహనీయునికి నివాళులు అర్పించిన ప్రజలు



**విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి18:**తూర్పు నియోజకవర్గంపరిధిలో శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు,30వ వర్ధంతి కార్యక్రమాలు 9 నుండి13వ వార్డులో ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రముఖులు. ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. 13 వ వార్డు వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ,విశాఖ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి పొత్రకండ ధర్మారావు,వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి ఆధ్వర్యంలో ఆరిలోవకాలనీ వెర్నె నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలవేసి నివాళు లర్పించిన

అనంతరం పండ్లు,రొట్టెలను వృద్ధులకు,పిల్లలకు పంపిణీ చేశారు.వార్డు ఉపాధ్యక్షులు మారిక జక్కన్న,పలువురు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు. వార్డులో జి ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ,రామకృష్ణాపురం శ్రీ కృష్ణాపురం పలు ప్రాంతాలలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# 27వ వార్డులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ కీ: శే: డా: నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా



శ్రీనగర్, వెజిటబుల్ మార్కెట్, ఎన్టీఆర్ విగ్రహం వద్ద

**దొండపర్తి పెన్ పవర్ జనవరి 18**

దొండపర్తి రామాలయం రోడ్డులో పాలికల వారి వీధిలో టీడీపీ సీనియర్ నాయకులు పాలికల సింహాచలం & మచ్చా కనకారావు ఆధ్వర్యంలో

మరియు దొండపర్తి మండా వారి వీధి వద్ద తోనంగి వెంకటేశ్వర రెడ్డి, మండా గురాచారి మరియు తోనంగి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి.

ఈ కార్యక్రమములకు ముఖ్య అతిధిగా స్థానిక 27వ వార్డ్ కార్పొరేటర్ మరియు మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గొలగాని వీరరావు బుజ్జి విచ్చేసినారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ గొలగాని వీరరావు బుజ్జి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతకాలం చిరస్మరణీయంగా తెలుగు వారు అందరూ తలుచుకునే ఒకే ఒక్క మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని, ఎన్టీఆర్ అంటే తెలుగువారి గుండె చప్పుడు అని, భారతదేశంలో ఒక నియంత్రీకృత పాలన అప్పటి కాంగ్రెస్ ప్రధానమంత్రి చేస్తూ దేశంలో ప్రతి రాష్ట్ర ముఖ్యమంత్రి తన చెప్పు చేతల్లో పెట్టుకొని ఆడించే ఆటగా, పాడించే పాటగా నియంత మాదిరి పాలన సాగిస్తుంటే భారతదేశంలో ఏ ఒక్కరు ఎదురు నిల్చుని ఎదిరించే ధైర్యం లేక తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తూ వున్న కాలంలో 1982 మార్చి 29వ తేదీన తెలుగువారి ఆత్మగౌరవం పేరుతో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీని ఎదిరించి నిలిచి నిర్మాణం చేసిన ఏకైక తొలి రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని, కేవలం పార్టీ పెట్టిన 9 నెలల కాలంలోనే అధికార పగ్గాలు చేపట్టి తెలుగుప్రజలకు తెలుగుదేశం పార్టీ చేరువయిందని భారతదేశంలో మొట్టమొదటి సారి మరే రాష్ట్రంలో లేని అన్ని రకాలు సంక్షేమ పథకాలకి నాంది పలికి అమలు చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కే దక్కుతుందని, ఢిల్లీ గద్దెను గడగడలాడించిన తొలి ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు అని ఆయన అన్నారు.

కుటిల రాజకీయాలతో గవర్నర్ల వ్యవస్థను అడ్డం పెట్టుకుని అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ ను గద్దె దించాలని కుతంత్రాలను ఎదిరించి 1984 వ సంవత్సరంలో మరోసారి ముఖ్యమంత్రి అయి తెలుగువాడి సత్తా చాటి చెప్పారని అతడు ఒక గొప్ప ఆశయ సాధకుడు అని, ఎన్టీఆర్ ఆశయాలతోనే తెలుగుదేశం పార్టీని ముందుచూపుతో నడిపిస్తున్న విజనరీ నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిజమయిన రాజకీయ వారసుడు అని, ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసే బాధ్యత ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పై వుందని అర్హులకు పథకాలు అమలు చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ 27వ వార్డులో తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ అనుకూలంగా ఉండే వార్డు అని కార్యకర్తలు అందరూ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ఐకమత్యంగా పని చేసి మరోసారి తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ గొలగాని వీరరావు బుజ్జి ని గెలిపించుకొన్నప్పుడే అదే అందరం ఎన్టీఆర్ కి అర్పించే నిజమయిన నివాళి అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో 27వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శివప్రసాద్, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకులు పి.వి.రమణారావు, పాలమూరి గురునాథ రావు, పాలికల సింహాచలం, మచ్చా కనకారావు, గుర్రాచారి, శంకర్ రెడ్డి, తాతబాబు, సూరిబాబు, గంగరాజు, మజ్జి వెంకట సత్యనారాయణ, ఆశిష్, నాగేంద్ర రెడ్డి, పాలికల రవి, జగన్, సన్యాసి రావు, పోలారావు, తోనంగి వెంకటేశ్వర రెడ్డి, నర్సింగ్, జాజిమొగ్గల త్రినాథ్, నాగభూషణం, యేసు, నాగశేషాద్రి, రాజు, గణేష్, చిన్నా, మోహన్, కోరాడ రమణ, రామచంద్ర రెడ్డి, గౌరుసు గురునాథ్ రెడ్డి, సీరపు లక్ష్మణ రెడ్డి, ఎర్రయ్య, కోటి, రౌతు శ్రీను, సుజాత, సుగుణ, సత్యవతి, అచ్చియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలంలో వైభవంగా తెప్పోత్సవం





**భక్తజన సందోహంతో పరవశించిన వరహాపుష్కరిణి**

**సింహాచలం, పెన్ పవర్, జనవరి 18 :** విశాఖపట్నం జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరహాలక్ష్మీనృసింహస్వామివారి వార్షిక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన తెప్పోత్సవం బహుళ పుష్య అమావాస్య ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పవిత్రోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఉత్సవాన్ని పురస్కరించుకుని స్వామివారు ఉభయ దేవేరులతో వేణుగోపాలస్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు. దేవస్థానం ఈవో సుజాత పర్యవేక్షణలో ఉదయం నుంచి అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించారు.

ముందుగా సింహగిరిపై వెలసిన స్వామివారిని వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ మెట్ల మార్గం ద్వారా వరహాపుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. అనంతరం ప్రత్యేకంగా సుందరంగా అలంకరించిన హంస వాహనంపై స్వామివారిని అధిష్టింపజేసి వరహాపుష్కరిణిలోని మండపం చుట్టూ మూడు పర్యాయాలు విహరింపజేశారు. ఈ దృశ్యం భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది.

వరహాపుష్కరిణి మండపంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మాఢవీధుల గుండా సర్వజన మనోరంజని వాహనంపై తిరువీధి సేవ ఘనంగా సాగింది.

తెప్పోత్సవం జరుగుతున్నంతసేపు వరహాపుష్కరిణి పరిసరాలు హరినామస్మరణలతో మారుమ్రోగాయి. భక్తుల జయజయధ్వానాలు, భజనలు, కీర్తనలు ఉత్సవ శోభను మరింత పెంచాయి.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది ఉత్సవ నిర్వహణలో చురుగ్గా పాల్గొన్నారు. మొత్తంగా సింహాచలం శ్రీ వరహాలక్ష్మీనృసింహస్వామివారి తెప్పోత్సవం భక్తుల హృదయాల్లో చెరగని ముద్ర వేసేలా ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా ముగిసింది.

# అనకాపల్లి జిల్లాలో పేకాట, కోడిపందాలపై పోలీసుల ఉక్కుపాదం

## వివిధ ప్రాంతాల్లో దాడులు 11 మంది అరెస్ట్, నగదు, కోళ్లు స్వాధీనం



**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 18 :** స్థానిక అనకాపల్లి జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో జిల్లా పోలీసులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పేకాట మరియు కోడిపందాల స్థావరాలపై చేపట్టిన ఈ ప్రత్యేక చర్యల్లో మొత్తం 11 మందిని అరెస్ట్ చేసి, నగదు సహా పందెం సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురం గ్రామంలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్.ఐ.జి.రవికుమార్ తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేశారు.

ఈ ఘటనలో ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.7,150 నగదు మరియు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఇదే సమయంలో పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రావాడ గ్రామ శివారు ప్రాంతంలో జరుగుతున్న కోడిపందాలపై ఎస్.ఐ.మహాలక్ష్మి నేతృత్వంలో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.1,150 నగదు మరియు రెండు పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు.

అలాగే రాంబిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కే.జీ.పాలెం గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో ఎస్.ఐ. నాగేంద్ర మరియు సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ ఘటనలో మరో ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా, రూ.1,150 నగదు మరియు రెండు పందెం కోళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో పేకాట, కోడిపందాలు వంటి అక్రమ కార్యకలాపాలను ఏమాత్రం సహించబోమని జిల్లా పోలీసులు స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక చర్యలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చలనచిత్ర రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందిన బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ అన్న**

## డాక్టర్ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా



**విశాఖ పెన్ పవర్ జనవరి 18 :**విశాఖ దక్షిణ నియోజకవర్గం 39 వ వార్డులోని లక్ష్మీ టాక్స్ పార్క్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద వార్డు తెలుగుదేశం కమిటీ ఆధ్వర్యంలో అన్నకి ఘనమైన నివాళు లర్పించి వివిధ సేవా సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మైలిపిల్లి శ్రీను, క్లస్టర్ ఇంచార్జ వాసుపల్లి దానేష్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు అబ్దుల్ అనీఫ్, బూత్ అధ్యక్షులు తిత్తి సాయి బలరాం, వార్డు ప్రధాన కార్యదర్శి బషీర్, వార్డు మహిళా నాయకురాలు గోవిందమ్మ, అరుణ, వార్డు నాయకులు సత్తిరాజులు, మాసూమ్ తదితరులు పాల్గొన్నారు

# స్వామివారిని దర్శించుకున్న దేవదాయ శాఖ కమిషనర్

ఆలయ నిర్వహణ, భక్తుల సౌకర్యాలపై అధికారులతో సమీక్ష



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 18 :** దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఆదివారం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న కమిషనర్‌కు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర్రావు కూడా ఆయనకు ఘన స్వాగతం తెలిపారు. స్వామివారి దర్శనం అనంతరం కమిషనర్ ఆలయ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆలయ నిర్వహణ తీరుతెన్నులు, నిత్య పూజలు, ఉత్సవాల నిర్వహణ, అలాగే భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన సమీక్షించారు. ముఖ్యంగా దర్శన ఏర్పాట్లు, శుభ్రత, త్రాగునీరు, ప్రసాద వితరణ, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలని కమిషనర్ సూచించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి చేపడుతున్న పనుల పురోగతిపై కూడా అధికారులతో చర్చించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఇతర దేవదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా విశాఖ పశ్చిమంలో ఘన నివాళులు





### పేదల సేవే నిజమైన నివాళి ప్రభుత్వ విప్ గణబాబు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 18 :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మహానేత క్రీ.శే. నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 90, 60, 91, 56వ వార్డుల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు పాల్గొని, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, ఎన్టీఆర్ రాజకీయాల్లో నైతిక విలువలకు మారుపేరని, పేదల సంక్షేమమే లక్ష్యంగా ఆయన పాలన సాగించారని కొనియాడారు. సామాన్య ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానాయకుడిగా ఎన్టీఆర్ గారు ఎప్పటికీ స్మరణీయులని తెలిపారు. ఎన్టీఆర్ గారి ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

జీవీఎంసీ 60వ వార్డు శ్రీహరిపురంలో పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టగా, 91వ వార్డులో పటోజు చిన్నారావుకు సుమారు రూ.38 వేల 727ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గణబాబు అందజేశారు. ఈ కార్యక్రమాలు ఎన్టీఆర్ పేదల పట్ల ఉన్న అనురాగానికి నిజమైన నివాళులని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, గల్లా చిన్న, శరగడం రాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే టీడీపీ జిల్లా నాయకులు, వార్డు నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మొత్తంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, మహానేత ఆశయాలను మరొక్కసారి గుర్తు చేశాయి.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నందవరపు సోములు స్మరించుకుంటూ నివాళులు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 18 :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌములు డాక్టర్ స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా విశాఖ పార్లమెంటరీ కమిటీ అధికార ప్రతినిధి నందవరపు సోములు ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ రాజకీయాల్లో ప్రవేశించి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేతని ఆయన పేర్కొన్నారు.

పేదల సంక్షేమం, మహిళల సాధికారత, గ్రామీణాభివృద్ధి కోసం ఎన్టీఆర్ గారు చేపట్టిన పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నటుడిగా, రాజకీయాల్లో సంచలన మార్పులు తీసుకొచ్చిన నాయకుడిగా ఎన్టీఆర్ గారి వ్యక్తిత్వం అనితరసాధ్యమని సోములు పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నేటి తరం నాయకులు నడవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ నుండి బహుమతి అందుకుంటున్న నందవరపు సోములు పాత జ్ఞాపకాలను కూడా పార్టీ నాయకులు గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ తో తనకు ఉన్న అనుబంధాన్ని సోములు భావోద్వేగంగా గుర్తు చేసుకుంటూ, ఆయన ఆశయాల సాధనకే తన రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# ఎన్టీఆర్ వర్ధింతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం జనవరి 18. పెన్ పవర్.** ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి. నియోజకవర్గంలో గల తెలుగుదేశ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతి పురస్కరించుకుని నియోజకవర్గంలో గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్ పేట జంక్షన్ వద్ద ఉన్న ఎన్టిఆర్ విగ్రహానికి మరియు కురుపాం మండల కేంద్రంలో గాంధీనగర్ జంక్షన్ వద్ద ఉన్న ఎన్టిఆర్ విగ్రహానికి మరియు పార్టీ ఆఫీస్ వద్ద ఉన్న ఎన్టిఆర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘననివాళి అర్పించే కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు ఆశయాలు, ఆదేశాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో ప్రజల కోసం పనిచేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీ పురం మరియు కురుపాం మండల వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గున్నారు.

# కూటమి పాలనలో పండగకే నైరాశ్యం

### రైతు నుంచి విద్యార్థి వరకూ అన్ని వర్గాలకూ అన్యాయం

### మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ



**విశాఖ దక్షిణం పెన్ పవర్, జనవరి 18:** కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలకు పండగ ఆనందమే లేకుండా పోయిందని శాసన మండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్య నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, రైతులు, ఉద్యోగు లు, విద్యార్థులు, పేదలు సహా ఏ వర్గానికీ న్యాయం జరగడం లేదని విమర్శించారు.

సంక్రాంతి పండగకు ముందే మద్యం ధరలు పెంచడం, భూముల విలువలను భారీగా పెంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలను షాక్ కొట్టే స్థాయిలో పెంచడాన్ని బొత్స తప్పుబట్టారు. రాష్ట్ర ఆదాయాల పేరుతో సామాన్యులపై భారం మోపుతున్నారని మండిపడ్డారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, పండిన పంటకు కొనుగోలుదారులే కనిపించని పరిస్థితి నెలకొందని అన్నారు. యూరియా కొరత ఇప్పటికీ కొనసాగుతోందని, రూ.270 ధర ఉన్న యూరియా బస్తా మార్కెట్‌లో రూ.600 పలుకుతోందని ఆరోపించారు. విద్యార్థుల పరిస్థితి మరింత దారుణంగా మారిందని బొత్స అన్నారు. 8 త్రైమాసికాలుగా ఫీజు రీయింబ ర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో రూ.5,600 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. దీని ప్రభావంతో ప్రైవేటు విద్యాసంస్థలు రెండు నెలలుగా సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితికి చేరుకున్నాయని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా అటకెక్కించారని విమర్శించారు. చంద్ర బాబు పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, మునుపెన్నడూ లేని విధంగా గ్రామ బహిష్కరణలు జరుగుతున్నాయని బొత్స ఆందోళన వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా లో వైయస్సార్సీపీ కార్యకర్త సాల్మన్ హత్య ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని, ఇది ము మ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. అంతిమ సంస్కారాలకు కూడా హాజరుకాకుం డా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి తూట్లుపొడి చే చర్యలని అన్నారు. గ్రీన్‌కో ప్రాజెక్టుపై జరుగు తున్న ప్రచారాన్ని కూడా బొత్స ఖండించారు. వైయస్ జగన్ హయాంలో కుదిరిన ఒప్పందాలకే ఇప్పుడు శంకుస్థాపనలు చేస్తున్నారని స్పష్టం చేశారు. పరిశ్రమల పేరుతో రియల్ ఎస్టేట్ కంపె నీలకు భూములు అప్పగిస్తే చూస్తూ ఊరుకోబో మని హెచ్చరించారు.

చివరగా, రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, పేదలకు ఆరోగ్యశ్రీ లేదని పేర్కొంటూ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బొత్స సత్యనారాయణ తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాల బాటలో కూటమి ప్రభుత్వం



- నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్బంగా ఘనంగా నివాళులు.
- టీడీపీ మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 18.** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు లర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య మాట్లాడుతూ.. ఎన్టీఆర్ కారణజన్ముడనీ, యుగ పురుషుడనీ, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడై తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు ఆయన పోరాటం చేశారనీ, కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడన్నారు. ఆయన వేసిన బాట అనుసరణీయంగా, ఆశయాల బాటలో ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. అనంతరం స్థానిక సిహెచ్ సి లో రోగులకు పండ్లు, బ్రెడ్డు, బిస్కెట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అడికటియ తిరుపతి రావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొంతేరి జగన్రాయ్, మాజీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాంగి శాస్త్రిబాబు, మాజీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాణాసింగి నీలకంఠం పాత్రో, మండల ఉపాకోశాధికారి కిరసాని పద్మనాభం, మాజీ వైస్ ఎంపీపీ రెయ్యల కొండలరావు, సీనియర్ నాయకులు కిరసాని లైకోను, మండల ఐటీడీపీ అధ్యక్షుడు కూడా సుబ్రహ్మణ్యం, సినియర్ నాయకులు మఠం రఘునాథ్ పడల్, జనసేన సినియర్ నాయకులు గంపరాయి జవహర్, ఎస్టీ సెల్ మండల సెక్రటరీ జి రఘునాథ్, టిఎన్ టియు మండల అధ్యక్షుడు పెనుమాలి చిరంజీవి, గోపాల్, చెట్టి నవీన్ కుమార్, ప్రసాద్ పడల్, సిమంచలం, గోపాల్, రామారావు, బీమన్న, సహాదేవ్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తి జంక్షన్‌లో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం



**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 18 :** తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం పెందుర్తి జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు ప్రధాన నిర్వాహకులుగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా విశాఖపట్నం మేయర్ పీలా శ్రీనివాసరావు, పెందుర్తి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మరియు ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ గండ బాబ్జి హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సినిమా రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా చెరగని ముద్ర వేశారని కొనియాడారు.

తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని తెలిపారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, వార్డు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ గారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు. మొత్తంగా పెందుర్తి జంక్షన్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం రాజకీయ నేతలు, పార్టీ శ్రేణులు, అభిమానుల సమక్షంలో ఘనంగా ముగిసింది.

# చింతపల్లిలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

### మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు.

### చింతపల్లిమండల అధ్యక్షులు కిల్లో పూర్ణచంద్రరావు





**చింతపల్లి పెన్ పవర్ జనవరి 18:-**

చింతపల్లి పాత బస్టాండ్ లో నందమూరి తారక రామారావు 31వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించారు తెలుగుజాతి గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు చల్లంగి జ్ఞానేశ్వరి, మండల అధ్యక్షులు కిల్లో పూర్ణచంద్రరావు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1982 మార్చి 22న తెలుగుదేశం పార్టీని ఆవిర్భవింపజేసి అత్యంత మెజారిటీతో విజయం సాధించి ముఖ్యమంత్రిగా ప్రస్థానం సాగించారన్నారు. తెలుగు జాతి గౌరవం, ఖ్యాతి, తెలుగుజాతి గొప్పతనం గురించి దేశం నలుమూలల తెలిసేలా చేశారన్నారు. ప్రతి తెలుగు వాణి మదిలో ఆయన దేవుడిగా కొలువై ఉన్నారన్నారు. అటువంటి మహా వ్యక్తిని స్మరించుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఉన్నంతకాలం ఆయన, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా ఉంటాడన్నారు. ఆయన ఆశయాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ కొరకు తామంతా ముందుండి నడిపిస్తామన్నారు. అనంతరం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు, టిడిపి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పెదిరెడ్ల బేతాళుడు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు లక్కోజు నాగభూషణం, మండల టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాజరవల్లి, మండల మహిళా నాయకురాలు దేపూరి కృష్ణవేణి, మండల ప్రధాన కార్యదర్శి ఏ .లక్ష్మణ్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com